RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: HYDERABAD | సంపుటి: 10 | సంచిక: 177 | ఆదివారం, 19 జనవరి, 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్: కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు: 08 వెల: 2 రూ/-

దున్నేవారిదే భూమి!

స్వావలంబన!!

బిజెపి కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ మార్కెట్ విధానాలను రద్దు, MSP చట్టం, రైతు రుణమాఫీ, రైతులకు రాతపూర్వక మైన హామీలన్నింటిని అమలు చేయాలని ఖనౌరి దగ్గర 55 రోజుల ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న రైతు నాయకులు జగ్జీత్ సింగ్ ధల్లేవాల్ ప్రాణలను కాపాడాలని

"రౌండ్ టేబుల్ సమావేశం"

తేది: 19-01-2025, ఆదివారం, ఉ॥ 10.30 గం॥లకు - స్థలం: షోయబ్ హాల్, సుందరయ్య విజ్ఞాన కేంద్రం, హైదరాబాద్.

రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులకు, భూ, పోడు, రైతు భరోసాకు భూ గరిష్ట పరిమితి, సమస్యలను పరిష్కరించి, ఇథనాల కంపెనీ లన్నింటినీ రద్దు చేయాలి.

తెలంగాణ రైతాంగ సమితి

MEGA DIGITALS Ph:9246505721

ఉండవల్లి చేరుకున్న

## అమిత్ షా




- ఏపీ పర్యటనకు వచ్చిన అమిత్ షా
- స్వాగతం పలికిన చంద్రబాబు, పవన్
- అమిత్ షాతో చంద్రబాబు, పవన్ సమావేశం

# అర్హులు ఎందరో!

కొత్త రేషన్‌కార్డుల కోసం ఎదురు చూస్తున్న పేదల నిరీక్షణకు త్వరలోనే తెరపడనుంది. కార్డుల జారీకి అర్హుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోంది. గతేడాది నిర్వహించిన సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన నివేదిక ఆధారంగా జాబితాను రూపొందించారు. జిల్లాలో రేషన్‌కార్డుల కోసం 23,542 దరఖాస్తులను ప్రాథమికంగా అర్హత ఉన్నట్లుగా గుర్తించారు. ఇందులో 17,492 దరఖాస్తుల పరిశీలన క్షేత్రస్థాయిలో పూర్తికాగా, మండలాల వారీగా అర్హుల జాబితాను రూపొందించారు. వీటిని గ్రామాల వారీగా విభజించి పంచాయతీ కార్యదర్శులకు పంపించారు. అర్హుల ఎంపికపై ఈ నెల 16న ప్రారంభమైన క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ ఈ నెల 20 వరకు పూర్తి కానుంది.



- రేషన్‌కార్డుల జారీకి కొనసాగుతున్న సర్వే
- క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల గుర్తింపు 8 నేటితో ముగియనున్న ప్రక్రియ
- జాబితాలో పేరు లేకపోతే మళ్లీ దరఖాస్తుకు అవకాశం
- ఈనెల 26న కొత్త కార్డులు జారీ



## మహా.. హైదరాబాద్!

- ప్రస్తుతం 7,257 చదరపు కిలోమీటర్లలోనే అథారిటీ
- విస్తరణతో 13 వేల చదరపు కిలోమీటర్లకు పెరిగే అవకాశం
- హెచ్ఎండీఏలోకి కొత్తగా మరో 4 జిల్లాలు, 32 మండలాలు
- 11 జిల్లాలు, 106 మండలాలు, 43 అర్బన్ స్థానిక సంస్థలకు చేరిక
- ప్రతిపాదనలు సిద్ధం చేసిన సర్కారు ఇటీవల సమీక్షించిన సీఎం రేవంత్
- త్వరలోనే బోర్డు, మంత్రివర్గంలో చర్చించి ఆమోదించే అవకాశం
- పరిధి విస్తరణతో అభివృద్ధికి ఊపు
- నగర శివారు ప్రాంత భూములకు ఇప్పటికే పెరిగిన డిమాండ్

## తిరుమలలో ఇటీవలి ఘటనలపై దృష్టి సారించిన కేంద్ర హోంశాఖ

- ఇటీవల తిరుపతిలో తొక్కిసలాట...
- ఆరుగురి మృతి
- తిరుమల లడ్డూ కౌంటర్ లో అగ్నిప్రమాదం
- తిరుమలలో పర్యటించనున్న కేంద్ర హోంశాఖ అదనపు కార్యదర్శి




## కేటీఆర్‌పై కేసు పెడితే రౌడీల్లా ప్రవర్తిస్తున్నారు

- వరంగల్ రీజియన్‌కు తెలంగాణ ఆర్టీసీ కేటాయించిన 112 ఎలక్ట్రిక్ బస్సుల్లో ఇవాళ(సోమవారం) 50 బస్సులను మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ప్రారంభించారు.
- హనుమకొండ బాలసముద్రం హయగ్రీవాచారి గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి బస్సులను ప్రారంభించారు.



## సంపాదకీయం

# అభివృద్ధిబాటలో వడివడిగా...!




ఆంధ్రప్రదేశ్ ప్రజలు అరవై నెలల చీకటి పాలన నుంచి విముక్తి పొంది కూటమి ప్రభుత్వానికి అఖండ విజయాన్ని ఇచ్చారు. కూటమి నేతలపై నమ్మకంతో ఓట్లేసి గెలిపించిన ప్రజల ఆశయాలకు తగ్గట్టుగా ఈ ఏడు నెలల కాలంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా అడుగులు వేస్తోంది. ఒకవైపు రాష్ట్రంలో ఉన్న సహజ వనరులను, మానవ వనరులను సద్వినియోగం చేసుకోవడంతో పాటు, మరోవైపు కేంద్రంతో సఖ్యతగా ఉంటూ ఒడుపుగా నిధులు సాధించుకోవడంలో సఫలీకృతం అవుతోంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిరాదరణకు గురైన అమరావతి, పోలవరం పనులు తిరిగి మొదలవ్వడం శుభ పరిణామం. రాజధాని అమరావతి నిర్మాణానికి రూ. 15వేల కోట్లు, పోలవరం తొలి దశ పనులకు రూ. 12,157కోట్లు దక్కడంతో కూటమి ప్రభుత్వం ఊపిరి పీల్చుకుంది. రాజధాని అమరావతిలో రూ. 11,467.27 కోట్ల వ్యయంతో పనులు మొదలైనాయి. ఎప్పుడో ఏడేళ్ల క్రితం పోలవరం నిర్వాసితులకు అప్పటి ప్రభుత్వం పునరావాస ప్యాకేజీ, ఇతర నిధులు చెల్లించింది. జగన్ రెడ్డి హయాంలో ఆ ఊసే లేదు. తాజాగా వివిధ కేటగిరీల కింద రూ. 996.47 కోట్లను పోలవరం నిర్వాసితులకు కూటమి ప్రభుత్వం అందజేసింది. పోలవరం ప్రాజెక్టులో నీటి నిల్వను తగ్గించబోమని, గోదావరి జల వివాద ట్రిబ్యునల్ అవార్డు %-% 1980 ప్రకారం జలాశయ పూర్తి స్థాయి మట్టాన్ని 45.72 మీటర్ల మేర నిలిపేలా నిర్మాణాన్ని చేపడుతున్నామని పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో వైసీపీ నాయకుల నోళ్లు మూతబడ్డాయి. ఇక రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పారిశ్రామిక, ఇంధన రంగాల్లో రూ. 1,82,162 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపింది. వాటి ద్వారా 2,63,411 మందికి ఉపాధి లభిస్తుంది. అదేవిధంగా రాష్ట్రంలోని యువత నైపుణ్యాలను వెలికి తీసి వారే స్వయంగా పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన రాష్ట్రంలోని రోడ్లపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. రూ. 860.81 కోట్ల ఖర్చుతో 19,911 కి.మీ. మేర రోడ్ల గోతులు పూడ్చివేత కార్యక్రమాలు చేపట్టింది. గత ప్రభుత్వ హయాంలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన ల్యాండ్ టైట్లింగ్ ఏక్ట్‌ను రద్దు చేయడమే కాకుండా ప్రజల భూ రక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ భూ దురాక్రమణ నిషేధ చట్టం -2024ను ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చింది. తొలి సంతకం డీఎస్సీ ఫైలుపై పెట్టడమే కాకుండా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నీ భర్తీ చేయడానికి ఏర్పాట్లు చేస్తోంది. గత ప్రభుత్వ హయాంలో రాజకీయ కక్షతో పేదలకు ఐదు రూపాయలకే కడుపు నింపే అన్నా క్యాంటీన్లను మూయించేయడం అందరికీ తెలిసిందే. కూటమి ప్రభుత్వం ఇప్పుడు తిరిగి 198 అన్నా క్యాంటీన్లను పునఃప్రారంభించి పేదల ఆకలి తీర్చడమే కాకుండా మరికొన్ని కొత్తవి కూడా ప్రారంభించే దిశగా ఆలోచిస్తుంది. ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు పేదలకు పెంచిన ఫించన్లను నెల మొదటి రోజునే లబ్ధిదారుల ఇంటి వద్దే ఇచ్చే కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నది. రైతుల వద్ద నుండి సేకరించిన ధాన్యానికి 24 గంటల్లోనే సొమ్మును రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నది. ఇప్పటికే 4,15,066 రైతుల నుండి సేకరించిన 27 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి గాను రూ. 6,083.69కోట్లు ఖాతాల్లో వేసి రైతుల కళ్ళల్లో వెలుగులు నిండేలా చేసింది. చేనేత రంగం రోజురోజుకూ కునారిల్లుతున్న దశలో మేమున్నామంటూ కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది. చేనేత కార్మికులకు అవసరమైన పరికరాలు అందచేస్తున్నది. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న 32 క్లస్టర్లతో పాటు కేంద్ర ప్రభుత్వం ఈ మధ్యనే రాష్ట్రానికి కొత్తగా ప్రకటించిన 10 చేనేత క్లస్టర్లను వినియోగించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అదేవిధంగా గంజాయి సాగు, రవాణాను పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. ఒకవైపు ఇలా అభివృద్ధి, సంక్షేమంపై సమదృష్టి పెట్టిన ప్రభుత్వం మరోవైపు గత ప్రభుత్వ తాలూకు మలినాలను తొలగించే విధంగా వ్యవస్థల ప్రక్షాళనపై దృష్టి సారించింది. అవినీతి, అక్రమార్కులను చట్టబద్ధంగా న్యాయస్థానాల ముందు నిలబెట్టి వారికి కఠిన శిక్షలు పడేలా చేస్తోంది. వైసీపీ హయాంలో పాఠశాల విద్యలో అల్లకల్లోలం సృష్టించిన జీఓ- 117ను వచ్చే విద్యా సంవత్సరం నుంచి రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. తరగతుల విలీనం, ఉపాధ్యాయుల సర్దుబాటు, టీచర్లకు వారానికి 42 పీరియడ్ల బోధన, ప్రాథమిక స్థాయిలో 20 మందికి ఒక టీచర్ లాంటి వాటిని అమలు చేసేందుకు తీసుకొచ్చిన ఈ జీఓతో పాఠశాల విద్య సర్వనాశనమైంది. అందుకే ప్రస్తుతం ఉన్న ఆరు రకాల బడుల స్థానంలో నాలుగు రకాల పాఠశాల వ్యవస్థను వచ్చే విద్యాసంవత్సరం నుండి అమలయ్యేలా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అదేవిధంగా మత్స్యకారులకు ఉరితాడుగా నిలిచిన జీవో 217ను రద్దు చేసింది. మత్స్యకారుల వేట నిషేధ భృతిని రెట్టింపు చేస్తూ రూ. 10వేల నుంచి రూ. 20వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అర్చకుల వేతనాన్ని రూ. 15 వేలకు పెంచింది. ధూపదీప నైవేద్యాలకు ఇచ్చే మొత్తం రూ. 5 వేల నుంచి రూ. 10 వేలకు పెంచింది. దేవాలయాల్లో నాయీబ్రాహ్మణులకు రూ. 15 వేల నుంచి రూ. 25 వేలకు వేతనాన్ని పెంచింది. ప్రజలకు మంచి చేయాలనే తపన, చిత్తశుద్ధి కలిగిన నాయకులు అధికారంలో ఉంటే రాష్ట్రం ఎంత అభివృద్ధి సాధించగలదో కూటమి ప్రభుత్వం చేసి చూపిస్తున్నది. రాష్ట్రంలో అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషమే లక్ష్యంగా స్వర్ణాంధ్ర 2047 విజన్‌తో కూటమి ప్రభుత్వం అద్భుతమైన ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసింది. అధినాయకుల ఆలోచనలకు, నిర్ణయాలకు, లక్ష్యానికి అనుగుణంగా పూర్తిస్థాయిలో ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం సహాయ సహకారాలు అందిస్తే 2029 నాటికి ఏపీ దేశంలోనే అభివృద్ధిలో ప్రథమ స్థానంలో ఉంటుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

**ప్రజలకు మంచి చేయాలనే తపన, చిత్తశుద్ధి కలిగిన నాయకులు అధికారంలో ఉంటే రాష్ట్రం ఎంత అభివృద్ధి సాధించగలదో కూటమి ప్రభుత్వం చేసి చూపిస్తోంది.**

**- కూసంపూడి శ్రీనివాస్**
**(జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి)**

# పని, జీవితం.. సమతుల్యత ఎలా?

ఆలోచించేలా నన్ను ప్రేరేపించే లేదా రెచ్చగొట్టే వాళ్లను నేను అభిమానిస్తాను. వారి అభిప్రాయాలలో కొన్నిటిని నేను అంగీకరించకపోవచ్చు గాని అవి నన్ను నా ఆలోచనల నుంచి విరామం తీసుకుని మననశీలమయ్యేలా, పునరాలోచించేలా చేసినందుకు నేను సంతోషపడతాను. అలా ఆలోచనలు పురిగొల్పే వాళ్లు మన దరిదాపుల్లో ఎంతో మంది ఉండరు. ఎన్.ఆర్. నారాయణమూర్తి (ఎన్ఆర్ఎన్), ఎస్.ఎన్. సుబ్రహ్మణ్యన్ (ఎస్ఎన్ఎస్) లాంటి విజ్ఞులు ఉన్నందుకు వారికి మనం కృతజ్ఞతాబద్ధులమవాలి. మన సమాజంలో, విశాల ప్రపంచంలో తమ సమున్నత స్థానాలను సొంతంగా సముపార్జించుకున్న వివేక శీలురు వారు. తమ సుదీర్ఘ, విలక్షణ వృత్తి జీవితాలలో తమ మనసులోని మాటలను సూటిగా చెప్పడాన్ని అలవరచుకున్న సుజనులు వారు. ఎన్ఆర్ఎన్, ఎస్ఎన్ఎస్ ఎప్పుడు ఏమి చెప్పినా ప్రజలు శ్రద్ధగా వింటారు, ప్రతిస్పందిస్తారు%-% కొందరు కలహశీలంగా! ఎన్ఆర్ఎన్, ఎస్ఎన్ఎస్ ఇరువురూ సంపదను వారసత్వంగా పొంద లేదు. అలా అని కూలీ లేదా వేతన భత్యాలు పొందే ఉద్యోగులు/ పారిశ్రామిక కార్మికులూ కాదు. సమగ్ర, సమర్థ యోగ్యతలు ఉన్న వృత్తి నిపుణులు వారు. ఇంజినీర్లుగా జీవితాలను ప్రారంభించి మొదటి తరం వ్యవస్థాపకులుగా ఎదిగిన వారు. తమ తమ సంస్థల లాభాలలో వాటాలు ఉన్నవారు. ఆ వాటాలకు పూర్తిగా అర్హులైన వారు. వారి ప్రపంచ దృక్పథం 'వారసుల', 'ఉద్యోగుల' ప్రపంచ దృక్పథాలకు భిన్నమైనవి. పర్యవసానంగా పని - జీవితం సమ తౌల్యతపై వారి దృక్పథం కూడా భిన్నమైనది. వారసులు అనేవారు అత్యున్నత స్థాయికి చేరేందుకు క్రింది స్థాయి నుంచి కష్టపడి పని చేయనక్కర లేదు. వారికి తెలుసు, అలాగే వ్యాపార జగత్తులోని ప్రతి ఒక్కరికీ తెలుసు - వారసులు ఏదో ఒక రోజున తమ సంస్థలో అత్యున్నత స్థాయికి చేరుకుంటారని. చాలా మంది వారసులు, పాత తరానికి చెందిన ఒక డజన్ కుటుంబాల వారు మినహా, సంపదనుగానీ, వ్యాపార విలువలను గానీ సృష్టించనివారేనని నేను భావిస్తున్నాను. దురదృష్టవశాత్తు అటువంటి వారసులలో కొంత మంది సమున్నత వ్యాపార విలువలు, సంపదను ధ్వంసం చేసినవారే. 1991కి పూర్వమూ, ఆ తరువాత అగ్రగామి పది దిగ్గజ వ్యాపార కుటుంబాల జాబితాలను పోల్చి చూడండి. మొదటి తరం వ్యవస్థాపకులలో అత్యధికులు అపూర్వ సంపద స్రష్టలే. ఇక కార్మికులు, ఉద్యోగుల విషయానికి వస్తే వారిలో అత్యధికులు నెలా నెలా వేతనభత్యాలు అందుకోవడం పట్ల సంతృప్తి చెందే వారే. వారి ప్రస్తుత హోదాను మించి ఉన్నత అంతస్థుకు చేరుకోవాలన్న ప్రగాఢ ఆకాంక్ష, ఆవశ్యక నైపుణ్యాలు లేనివారే. ఒక ఉద్యోగి ఒక వారంలో ఎన్ని గంటలపాటు పనిచేయాలన్న విషయమై ఎన్ఆర్ఎన్, ఎస్ఎన్ఎస్ వ్యాఖ్యలను విమర్శించినవారు చాలవరకు వారసులు, ఉద్యోగులుగా నేను గమనించాను. వారానికి 70 గంటల పాటు పనిచేయాలని ఎన్ఆర్ఎన్ అన్నారు. వారానికి 90 గంటల పాటు పనిచేయాలని ఎస్ఎన్ఎస్ అన్నట్టు వార్తలు వెలువడ్డాయి. ఆ అభిప్రాయాలు వారి వారి దృక్పథాల నుంచి సరైనవేనని నేను భావిస్తున్నాను. ఎన్ఆర్ఎన్ ఇలా అన్నారు: "భారతదేశ ఉత్పాదక సామర్థ్యం ప్రపంచంలోనే చాలా తక్కువ.. కనుక మన యువజనులు 'ఇది నా దేశం, వారానికి 70 గంటలు పని చేయదలుచుకున్నాను అని తమకు తాము చెప్పుకోవాలి, సంకల్పించుకోవాలి'. నారాయణ మూర్తి వ్యాఖ్యలపై చాలా చర్చ జరిగింది. తీవ్ర విమర్శలు చెలరేగాయి. అయితే ఆయన వెనక్కి తగ్గ లేదు. ఒక ఎస్ఎన్ఎస్, ఎప్పుడు రికార్డు అయిందో తెలియని ఒక వీడియోలో ఇలా అన్నారు: 'ఆదివారాలూ కూడా మీ చేత పనిచేయించలేక పోతున్నందుకు నేను నిజంగా విచారిస్తున్నాను. అలా ఆదివారాలు కూడా మీ చేత



పనిచేయించగలిగితే నేను చాలా సంతోషిస్తాను. నేను ఆదివారాలూ పని చేస్తుంటాను'. పారిశ్రామిక కార్మికులకు 8 గంటల పనిదినం తొలుత జర్మనీలో 1918లో చట్టబద్ధమయింది. దరిమిలా 8 గంటలు శ్రమ, 8 గంటలు వినోదాలు (రిక్రియేషన్), 8 గంటలు విశ్రాంతి అన్నది ఒక విశ్వజనీన నియమయింది. వినోదాలకు రోజూ 8 గంటల సమయాన్ని వెచ్చించే వ్యక్తి ఒక్కరినీ నేను చూడలేదు. 'ఆహారం భుజించడం, బట్టలు ఉతుక్కోవడం, వ్యాయామం చేయడం, ఆటలు ఆడడం, సినిమాలు చూడడం, వార్తాపత్రికలు, పుస్తకాలు చదవడం, షాపింగ్ చేయడం, ఉబుసుపోక కబర్లు చెప్పుకోవడం మొదలైనవన్నీ రిక్రియేషన్ కిందకు వస్తాయా? ఆ విధంగా చూస్తే రిక్రియేషన్‌కు 8 గంటలు సరిపోవేమో! పారిశ్రామిక కార్మికులలో చాలా మంది చేసిన పనులనే మళ్లీ మళ్లీ చేస్తుంటారు. చాలా తక్కువ మంది మాత్రమే కొత్త నైపుణ్యాలు నేర్చుకుని మరింత సంక్లిష్ట పనులు చేసే అర్హతలు సంపాదించుకుంటారు. డెస్క్ ఉద్యోగాలు ప్రాచుర్యంలోకి వచ్చినప్పుడు 8%-8-%8 నియమాన్నే అనుసరించడం ఆరంభమయింది. డెస్క్ ఉద్యోగులలో చాలా మంది చేసేవి కూడా పునరుక్తమవుతుండేవి. ఈ దృష్ట్యా కార్మికులు/ ఉద్యోగులలో అత్యధికులకు 8- 8-8 నియమం బాగా ఆమోదయోగ్యమయింది. ఆటోమేషన్, రోబోలు, కృత్రిమ మేధ (ఏఐ) వచ్చిన దరిమిలా ఆ నియమం కొద్ది గంటలుగా మారింది. కార్మికులు/ ఉద్యోగులు ఎక్కువ గంటలు పనిచేయవలసిన అవసరం లేకపోయింది. అయితే ఉత్పాదక సామర్థ్యం పెంచుకునేందుకు కొత్త పరికరాలు, సాంకేతికతలు, యంత్ర వ్యవస్థలు అవసరమయ్యాయి. ఎన్ఆర్ఎన్, ఎస్ఎన్ఎస్‌ల వ్యాఖ్యలు ఇటువంటి కార్మికులు/ ఉద్యోగుల నుద్దేశించి చేసినవి కావని నేను భావిస్తున్నాను. కార్మికులు/ఉద్యోగులకు భిన్నంగా రైతులు 8- 8-8 నియమాన్ని అనుసరించారు. వ్యవసాయంలో మొదటి 8 గంటల వ్యవధి 10 నుంచి 12 గంటలకు పొడిగింపబడుతుంది.

ఆ అదనపు గంటల్లో కూడా పూర్తిగా పనిచేస్తేనే మొదటి 8 గంటల్లో జరగాల్సినవి జరుగుతాయి. అదేవిధంగా డాక్టర్లు, న్యాయవాదులు, న్యాయమూర్తులు, వాస్తుశిల్పులు, శాస్త్రవేత్తలు, నటీనటులు మొదలైన వృత్తి నిపుణులు రోజుకు కేవలం 8 గంటలు మాత్రమే పని చేయరు. రోజుకు 12 గంటలు, అంతకంటే ఎక్కువ సమయం పనిచేసే వృత్తి నిపుణులు నాకు తెలుసు. అలాగే శని, ఆదివారాలు కూడా మామూలు రోజుల్లో మాదిరిగానే పనిచేసే వృత్తి నిపుణులు ఎంతో మంది ఉన్నారు.

విజయాలు సాధించిన వృత్తి నిపుణులు సుదీర్ఘ పనిగంటలు గురించి ఫిర్యాదు చేయరు. వారు ఇష్టపూర్వకంగానే ఎక్కువ గంటల పాటు పనిచేస్తారు. కనుక 8- 8-8 నియమం అనేది మానవులు అందరికీ ఒక విధంగా వర్తించదు. ప్రతి రోజూ సాధారణ సమయం కంటే ఎక్కువ గంటల పాటు పని చేయడం నాకు సంతోషంగానూ, సంతృప్తికరంగానూ ఉంటుంది. 'పని'కి నా నిర్వచనంలో న్యాయవాదం (ప్రాక్టీసింగ్‌లా) పార్లమెంటరీ కార్యకలాపాలు, చదవడం, రాయడం, ప్రసంగించడం, ప్రజలు చెప్పే విషయాలు వినడం, పార్టీ కార్యకర్తలతో చర్చలు జరపడం, వివాహాలు, పుట్టినరోజు వేడుకలు లేదా పుస్తకావిష్కరణలు మొదలైన సామాజిక కార్యక్రమాలకు హాజరవడం మొదలైనవన్నీ చేరతాయి. నేను నిద్రపోకుండా ఉన్న సమయమంతటినీ 'పని చేసే సమయం' గానే పరిగణిస్తాను పని- జీవితం సమతౌల్యత అనేది ఏ వ్యక్తికి ఆ వ్యక్తి సొంతంగా, స్వతంత్రంగా సాధించుకోవల్సినది అని నేను విశ్వసిస్తున్నాను. పని- జీవితం మధ్య నేను ఒక సమతౌల్యతను పాటించగలుగుతున్నానని చెప్పేందుకు సంతోషిస్తున్నాను. ఎన్ఆర్ఎన్, ఎస్ఎన్ఎస్‌లు తమ తమ వృత్తి జీవితాలలో గొప్ప విజయాలు సాధించినవారు. సమాజంలో ఒక ఉన్నత స్థానాన్ని సముపార్జించుకున్నవారు. కనుక భారతీయులు మామూలు కంటే ఎక్కువ గంటలు పనిచేసి తీరాలని చెప్పేందుకు వారు పూర్తిగా అర్హులు. ఈ విషయంలో వారిపై పలువురు చేసిన విమర్శలు, వ్యంగ్య దూషణలు అర్థం లేనివి. భారీ ఆదాయం, అపరిమిత ఆస్తులు ఉన్న స్త్రీ పురుషులు ఎంతో మంది నాకు తెలుసు. అయితే ఆ భాగ్య రాశులేవీ వారిలో ఎలాంటి అతిశయాలకు కారణమవలేదు. వారు చాలా నిరాడంబర జీవితాన్ని గడుపుతారు ఆహారాన్ని మితంగా తీసుకుంటారు. మంచి దుస్తులు ధరిస్తారు. అయితే మిరుమిట్లు గొల్పేవి కావు. ఎటువంటి పటాటోపాలకు పోకుండా తమను కలిసినవారందరితోనూ నమ్రంగా మాట్లాడతారు. యువజనులు సుదీర్ఘ గంటల పాటు చేసే ఉత్పాదక కృషే ఒక వర్ధమాన దేశాన్ని నిజంగా సంపద్వంతం చేస్తుందని కోట్లాది ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరుస్తుందనే సత్యాన్ని ఆకాంక్షాభరిత యువతరం మనసుల్లో పాదుకొల్పేందుకే ఎన్ఆర్ఎన్, ఎస్ఎన్ఎస్‌లు ఆ విధంగా మాట్లాడారని నేను భావిస్తున్నాను. నిజానికి వారి ఆ వ్యాఖ్యలు నేటి యువతరాన్ని జాతి నిర్మాణానికి పురిగొలిపే పిలుపులు. ఆ వ్యాఖ్యలు ఎంత మాత్రం వివాదాస్పదమైనవి కావు. ప్రజలను ఆలోచించేలా అవి అనుద్దేశపూర్వకంగానే ప్రేరేపిస్తున్నాయి. పని%-%జీవితం మధ్య సమతౌల్యాన్ని అన్వేషిస్తున్న వారికి అదేమంత చెడ్డ విషయం కాదు కదా. యువజనులు సుదీర్ఘ గంటల పాటు చేసే ఉత్పాదక కృషే ఒక వర్ధమాన దేశాన్ని సంపద్వంతం చేస్తుందనే సత్యాన్ని యువతరం మనసుల్లో పాదుకొల్పేందుకే వారానికి 70 లేదా 90 గంటలపాటు పనిచేయాలని నారాయణమూర్తి, సుబ్రహ్మణ్యన్ చెప్పారు. వారి ఆ వ్యాఖ్యలు నేటి యువతరాన్ని జాతి నిర్మాణానికి పురిగొలిపే పిలుపులు.

**- (వ్యాసకర్త కేంద్ర మాజీ మంత్రి,**
**కాంగ్రెస్ సీనియర్ నాయకులు)**

# చిన్న లగచర్ల మీద పెద్ద పిడుగు

మన దేశంలో అభివృద్ధి పేరిట భారీ పరిశ్రమలు, ప్రాజెక్టుల కోసం భూసేకరణ చేసిన సందర్భాలలో భూమి ఎక్కువగా ఉన్నవాళ్లకే అధిక ప్రయోజనం చేకూరుతున్నది. గత పదేళ్ళుగా అన్ని రకాల భూ సేకరణలు 2013 భూసేకరణ చట్టం ఆధారంగానే జరుగుతున్నాయి. వికారాబాద్ జిల్లాలోని దుద్యాల మండలం, లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీల ఏర్పాటు కోసం 632 ఎకరాల 26 గుంటల భూసేకరణకు నోటిఫికేషన్ జారీ అయింది. ఇందులో సగం వరకు ప్రభుత్వ భూములు. కొన్ని దశాబ్దాల క్రితం లావుని/ అసైన్మెంట్ పట్టాలు పొందిన గిరిజన లంబాడీ తెగవారు సాగు చేస్తున్నారు. మిగతావి ఎస్సీలు, బడుగు, బలహీన కులాలకు చెందినవి. గమనించవలసిన విషయం ఏమిటంటే%-% ఆధిపత్య కులాలుగా ఉన్న రెడ్డి సామాజికవర్గాల భూములు ఇందులో కేవలం ఒక ఎకరా పందొమ్మిది గుంటలు మాత్రమే! అందుకనే సామాజికంగా బలహీనులైన వారికి హక్కులు కల్పించే చట్టాలు వాటంతట అవి అమలు కావు. వాటి సాధనకు పోరాటాలు చేయాలి. 2013 చట్టంలో సామాజిక అంచనా అని ఒక వెసులుబాటు ఉన్నది. 75 శాతం భూ యజమానులు "మా భూములు ఇవ్వం" అని అసమ్మతి తెలియజేస్తే అట్టి భూసేకరణను నిలుపుదల చేయాలి. ఇలాంటి హక్కులు ఉన్నాయని ప్రజలకు తెలియదు. వాటిని తెలియజేసే సంస్కృతి మన పాలనా యంత్రాంగానికి లేదు. 2011 జనాభా లెక్కల ప్రకారం లగచర్ల గ్రామంలో 2092 మంది జనాభా ఉన్నది. ఇప్పుడు పెరిగి ఉంటుంది. గ్రామంలో మొత్తం 372 ఇళ్ళు ఉన్నాయి. ఎస్టీలు (లంబాడీ) తెగలు 33శాతం, ఎస్సీలు 9.8శాతం ఉండగా, మిగతా అంతా బడుగు బలహీన వర్గాల కుటుంబాలు. ఇళ్ళు అన్నీ తాండూరు, షాబాద్ బండలు పైకప్పులుగా ఉన్నాయి. ఈ మధ్యనే భూముల ధరలు పెరిగి కొన్ని సిమెంటు స్లాబులు వచ్చాయి. 39 శాతం అక్షరాస్యత ఉంది. అందరివీ వ్యవసాయ ఆధారిత కుటుంబాలే. ఈ ప్రాంత ప్రజల జీవితాలు పూర్తిగా ప్రకృతి తోనే ముడిపడి ఉన్నాయి. ఇక్కడ ఒక ఫార్మా కంపెనీ అనేది ఊహకందని ఆలోచన. అభివృద్ధి పేరుతో వాళ్ల భూములు పోతాయన్న బాధతో గ్రామస్థులంతా మా చిన్న లగచర్ల మీద పెద్ద పిడుగు పడింది అన్న విషయం తెలుసుకొని గత రెండు నెలల నుంచి నిరసనలు చేస్తున్నారు. ఏ కమ్యూనిస్టులు, ఇతర రాజకీయ పార్టీలు, సామాజిక కార్యకర్తలు, హక్కుల సంఘాలు వీరిని పలకరించ లేదు. జిల్లా కలెక్టర్ ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా లగచర్లకు చేరగానే నిరసనలు మొదలయ్యాయి. అక్కడి ప్రజలకు వచ్చిన వ్యక్తి కలెక్టరా, అంతకంటే చిన్న అధికారా, పెద్ద అధికారా అనే విషయం తెలియదు. వాళ్ళ భూములు పోతున్నాయన్న బాధలో ఎవ్వరు వచ్చినా అడ్డగించాలని చూస్తారు. ప్రజలను రెచ్చగొట్టడంలో ప్రతిపక్షాలు విజయం సాధించి ఉండవచ్చు. కానీ, కలెక్టర్ మీద దాడి అంటూ అక్కడి యువతపై, రైతు కూలీలపై, రైతులపై అనేక క్రిమినల్ కేసులు నమోదు చేశారు. అరెస్టులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేశారు. అరెస్టు అయిన వారిని సంగారెడ్డి జైలుకు తీసుకువెళ్ళి అక్కడ చాలా రోజులు నిర్బంధంలో ఉంచారు. నిరసన తెలిపే హక్కు మనకు భారత రాజ్యాంగం కల్పించిందనేది మరవరాదు. "రెవిన్యూ రికార్డులలో ప్రభుత్వ భూములుగా ఉన్న అసైన్మెంట్ పట్టాలు. ప్రభుత్వం తన భూములను తాను తీసుకుంటుంది. అయినా డి%-%ఫారం పట్టా పొంది సాగు చేసుకుంటున్న వారికి ఎకరాకు రూ. 10 లక్షలు, పట్టా భూములకు రూ. 15 లక్షలు ఇస్తారు. ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తుంది" అంటూ మరో పక్క దళారీలు, రాజకీయ నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఈ గ్రామస్థుల చెవులు కొరుకుతూనే ఉన్నారు. ఒక పక్క పిల్లల అరెస్టులు, మరోవైపు భూములు పోవడం, ఎలా బతకాలనే బాధ, భయాలతో గ్రామస్థులంతా ఊరు వదిలి బయటకు వెళ్ళిపోతున్నారు. లగచర్ల, హకీంపేట, పోలేపల్లి... ఈ ఊళ్ళలో వ్యవసాయ ఆధారిత కుటుంబాల సంఖ్యకూ, ప్రభుత్వం ఇవ్వజూపిన ఉద్యోగ ఉపాధి అవకాశాల సంఖ్యకూ ఎక్కడా పోలికే ఉండదు. అంతేగాక అక్కడున్న పచ్చని వాతావరణం అంతా కలుషితం అవుతుంది. అసలే అరకొర పంట పొలాలు, అవి కూడా పనికిరాకుండా పోతాయి. పరిశ్రమల స్థాపన పేరిట హైదరాబాద్ చుట్టూ పటాన్ చెరువు, జీడిమెట్ల, ఐడీఏ బొల్లారం, ఐడీఏ నాచారం, ఐడీఏ కాటేదాన్ ఈ ప్రాంతాలన్నీ వాతావరణ కాలుష్యంతో పాటు భూగర్భ జలాలను, వాయువును, నీటిని కలుషితం చేశాయి అన్నది మనం గుర్తు పెట్టుకోవాలి. కొడంగల్ అసెంబ్లీ డెవలప్‌మెంట్ అథారిటీ (కాడ) పేరిట అభివృద్ధిలో భాగంగా ఈభూములన్నీ కలుషితం అవుతాయి. దానికి తోడు ఎంతోమంది రైతులు భూ నిర్వాసితులుగా రోడ్డున పడతారు. ప్రభుత్వాలు, మీడియా వీరిని మరిచిపోతాయి. ఇది పూర్తిగా వెనకబడిన ప్రాంతం. ఇక్కడి ప్రజలు సరైన ఉపాధి పనులు లేక వలసలు వెళుతుంటారు. ఇలా జరగకుండా ఉండాలంటే%-% ఏ స్థాయిలో ఉపాధి, ఉద్యోగాలు దొరకుతాయో చూడాలి. నా నియోజకవర్గ ప్రజలకు నేను అన్యాయం చేస్తానా అంటూనే అభివృద్ధి జరగాలి అంటే భూములు కావాలి అంటున్నారు ముఖ్యమంత్రి. అలాగే ముఖ్యమంత్రి తన స్వంత నియోజకవర్గ ప్రజల మీద అభిమానంతో లగచర్ల ప్రజలపై నమోదైన క్రిమినల్ కేసులు వెనక్కి తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికీ కొనసాగుతున్న వేటను ఆపమని అడుగుతున్నారు. భూసేకరణతో విస్తాపనకు గురి కాబోతున్న లగచర్ల గ్రామ ప్రజల బతుకు తెరువు కోసం వారికి ఆత్మ స్థైర్యాన్ని ఇవ్వాలని కోరుతున్నారు. ఇది పూర్తిగా వెనకబడిన ప్రాంతం. ఇక్కడి ప్రజలు సరైన ఉపాధి పనులు లేక వలసలు వెళుతుంటారు. ముఖ్యమంత్రి తన స్వంత నియోజకవర్గ ప్రజల మీద అభిమానంతో లగచర్లలో నమోదైన క్రిమినల్ కేసులు వెనక్కి తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. లగచర్ల గ్రామ ప్రజల బతుకు తెరువు కోసం వారికి ఆత్మ స్థైర్యాన్ని ఇవ్వాలని కోరుతున్నారు.

**- వి. బాలరాజు**
**తహశీల్దారు రిటైర్డు**

# పసుపు సేద్యం

మన సంస్కృతీ సంప్రదాయాలలో పసుపు ప్రాధాన్యం గురించి సంపూర్ణ అవగాహన లేనివారు సైతం ఆ సుగంధ ద్రవ్యం ఆరోగ్యవర్ధిని అని చెప్పడం కద్దు. ముఖ్యంగా కోవిడ్ భయానక అనుభవాలను ఇంకా మరచిపోనివారు ఆ విషయాన్ని మరీ ఘంటాపథంగా ఘోషిస్తారు. ఆ విపత్కర కాలంలో రోగ నిరోధక శక్తిని పెంపొందించుకునేందుకు నెలల తరబడి రోజూ పాలలో చిటికెడు పసుపు పొడి కలుపుకుని తాగిన వారు సంఖ్యానేకంగా ఉన్నారు. పసుపు ఆరోగ్య ప్రదాయిని మాత్రమే కాదు, ఐశ్వర్య ప్రదాయిని కూడా. ఆ ఐశ్వర్యాభివృద్ధిలో రైతులకు చేదోడు వాదోడుగా ఉండేందుకై కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డును ఏర్పాటు చేసింది. రాజకీయాలతో ముడివడని వ్యవహారం ఈ రోజుల్లో ఏదీ ఉండదు కదా. అందునా రైతులకు సంబంధించిన విషయాన్ని పాలకులు ఖాయం చేయడమనేది అంత త్వరగా జరగదు. కనుకనే రైతులు పసుపు బోర్డుకై మొక్కవోని దీక్షతో పోరాడారు. ఈ క్రమంలో ఒక నాయకురాలిని పార్లమెంటుకు ఎన్నుకోవడానికి నిరాకరించారు, అంతకంటే ముఖ్యంగా 2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో ప్రధాని పైనే పోటీ చేసేందుకు నిజామాబాద్ నుంచి వారణాసి వెళ్లి నామినేషన్లు వేశారు. తెలంగాణ పసుపు రైతుల డిమాండ్‌కు సరైన రీతిలో ప్రతిస్పందించడంలో కాలవిలంబన చేసినా మోదీ అంతిమంగా శ్రేయోదాయకమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. మకర సంక్రాంతి రోజున నిజామాబాద్‌లో ప్రారంభమైన పసుపు బోర్డు 'మోసుకొచ్చాం స్వరాజ్యమ్మూట మూట విప్పితే ఏమీ లేదు' చందం కాకూడదు. ఒక నిర్దిష్ట పంట అభివృద్ధికి ప్రత్యేకంగా ఏర్పడే బోర్డుకు కొత్త వంగడాలు సృష్టించడం, తెగుళ్ల నివారణకు కృషి చేయడం, దిగుబడుల నాణ్యత పెంచడం, మార్కెట్ విస్తరించడం, కొత్త మార్కెట్ సృష్టించడం మొదలైన బాధ్యతలు ఉంటాయి. తెలంగాణతో సహా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాలలోని పసుపు రైతుల సంక్షేమ సాధనకు ఈ జాతీయ బోర్డు బాధ్యత వహిస్తుంది. అయితే దేశంలో ఆర్థికంగా వెనుకబడిన జిల్లాల్లో ఒకటిగా ఉన్న అవిభక్త నిజామాబాద్ జిల్లాలో పసుపు సాగు విస్తీర్ణం మరే ప్రాంతంలో కంటే ఎక్కువ. కనుక ఈ గోదావరీ తీరస్థ ప్రాంతం రైతుల (బోర్డు కోసం పోరాడడంలో ముందున్నదీ వీరే కదా) అభ్యున్నతిపై పసుపు బోర్డు ప్రత్యేక శ్రద్ధ చూపాలి. పసుపు సేద్యం, వాణిజ్యంలో భారత్ ప్రపంచ అగ్రగామిగా ఉన్నది. ప్రపంచ పసుపు ఉత్పత్తిలో 70 శాతం వాటా, వాణిజ్యంలో 62 శాతం వాటా భారత్ సొంతం. 2023%-%24లో 226.5 మిలియన్ డాలర్ల విలువైన 1.62 లక్షల టన్నుల పసుపు ఉత్పత్తులను భారత్ ఎగుమతి చేసింది. అంతర్జాతీయ పసుపు విపణిలో మరింత వాటాను సాధించుకోగల సత్తా మన దేశానికి ఉన్నది. అయితే అందుకు నవీన సాగు పద్ధతులను అనుసరించడం ద్వారా మరింత నాణ్యమైన పసుపును ఉత్పత్తి చేయడంపై దృష్టి పెట్టవలసిన అవసరమున్నది. 2030 సంవత్సరం నాటికి 100 కోట్ల డాలర్ల విలువైన పసుపు ఎగుమతులను లక్ష్యంగా కేంద్రం నిర్దేశించింది. ఈ లక్ష్య పరిపూర్తిలో పసుపు బోర్డు బృహత్తర పాత్ర నిర్వహించవలసి ఉన్నది. ఔషధాలు, సౌందర్య సాధనాల తయారీలో పసుపును విరివిగా వాడుతున్నందున అంతర్జాతీయంగా ఈ సుగంధ ద్రవ్యానికి మంచి గిరాకీ ఉన్నది. విదేశీ మార్కెట్లకు మరింతగా సరఫరా చేయడం ద్వారా రైతులు తమ ఆదాయాన్ని ఇతోధికంగా పెంచుకోవచ్చు. అంతర్జాతీయ విపణి అవసరాలకు అనుగుణంగా దేశీయ పసుపు సాగు పద్ధతులు మార్చుకోవల్సిన అవసరమున్నది. నాణ్యమైన పసుపును ఎగుమతి చేసినప్పుడు ఈ సుగంధ ద్రవ్యం ద్వారా దేశానికి సమకూరుతున్న ఆదాయం మరింతగా పెరుగుతుంది.

# వేశ్యా పతివ్రత

తల్లి తండ్రుల కుల మత పంతంలో
కూతురి కన్నీటితో తడిసిన పరువులెన్నో
సంప్రదాయ సంకెళ్ళతో సన్నగిల్లిన సఖి ఆసలెన్నో
మెత్తటి పసుపుతాడు కొయ్యలకు మూడు ముళ్ళ
ఉరి వేయబడిన వనితల మనసులెన్నో
ఆర్థిక స్వేచ్ఛకై ఆశయాలను పంజరంలోకి నెడుతూ
ఏడడుగులు నడిచిన అతివలెందరో
మనువాడిన మొగుడితో మరణం వరకు
మానసిక వనవాసం చేసే సీతలెందరో
నాన్న పేరుకై నలిగి పోయినా పరిమళించే
మల్లెవంటి నారీమణుల నవ్వుల నటనలెన్నో
బిడ్డల సజీవ సమాధులపై
కుల అహంకార సౌధాలను నిర్మించిన కన్నవారెందరో
పరువూ ప్రతిష్ఠల పరదాల చాటున ప్రతి రేయి పతనమయ్యే
వేశ్యా పతివ్రతల తనువులెన్నో

**నేపా సంతోష్ అచ్యుత్ కుమార్,**
**అసిస్టెంట్ ప్రొఫెసర్,**
**కాళోజీ ప్రతిభా పురస్కార గ్రహీత**
**8639442397.**

తెలంగాణ సేన

ఆదివారం, 19 జనవరి, 2025

# అర్హులు ఎందరో!

కొత్త రేషన్‌కార్డుల కోసం ఎదురు చూస్తున్న పేదల నిరీక్షణకు త్వరలోనే తెరపడనుంది. కార్డుల జారీకి అర్హుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోంది. గతేడాది నిర్వహించిన సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన నివేదిక ఆధారంగా జాబితాను రూపొందించారు. జిల్లాలో రేషన్‌కార్డుల కోసం 23,542 దరఖాస్తులను ప్రాథమికంగా అర్హత ఉన్నట్లుగా గుర్తించారు. ఇందులో 17,492 దరఖాస్తుల పరిశీలన క్షేత్రస్థాయిలో పూర్తికాగా, మండలాల వారీగా అర్హుల జాబితాను రూపొందించారు. వీటిని గ్రామాల వారీగా విభజించి పంచాయతీ కార్యదర్శులకు పంపించారు. అర్హుల ఎంపికపై ఈ నెల 16న ప్రారంభమైన క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ ఈ నెల 20 వరకు పూర్తి కానుంది వికారాబాద్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో ప్రస్తుతం 2,41,179 రేషన్ కార్డులు ఉండగా 8,09,218 మంది సభ్యులు ఉన్నారు. స్వరాష్ట్రం ఏర్పాటైన త ర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 2018, 2022లో అర్హులుగా గుర్తించిన వారిలో కొందరికి మాత్రమే ఆహార భద్రత కార్డులు జారీ చేశారు. మీసేవా ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించినప్పుడు కొందరు రేషన్ కార్డులకు, మరికొందరు మార్పులు, చేర్పుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలోనూ కొందరు తెల్ల కాగితాలపై రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సామాజిక ఆర్థిక, కుల గణన సర్వేలో ప్రజలు రేషన్ కార్డులు కావాలంటూ దరఖాస్తు పెట్టుకున్నారు. ఆన్‌లైన్‌లో పొందుపరిచిన సర్వే ఆధారంగా ఉన్నతాధికారులు 360 సాఫ్ట్‌వేర్ సాంకేతికతను ఉపయోగించి అర్హులను ఎంపిక చేశారు. ఈ జాబితా ఆధారంగా ఈనెల 16 నుంచి క్షేత్రస్థాయిలో అర్హుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వారికి వార్షికాదాయం రూ. 1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లోని వారికి రూ.2 లక్షల లోపు ఉంటే అర్హతగా నిర్ణయించారు. మాగాణి(తరి) 3.5 ఎకరాలు, మెట్ట 7 ఎకరాల వరకు ఉండవచ్చని నిబంధన విధించారు. దరఖాస్తుదారుడి పేరిట కారు ఉంటే నమోదు చేయాలని సూచించగా, వ్యవసాయ ట్రాక్టర్లు, వ్యవసాయ వాహనాలకు మినహాయింపు ఇచ్చారు.

**గ్రామ, వార్డు సభల్లో అర్హుల ఎంపిక**

జిల్లాలో కొత్తరేషన్ కార్డుల జారీకి నిర్వహిస్తున్న క్షేత్రస్థాయి పరిశీలన శనివారం వరకు 74 శాతం పూర్తయింది. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తుల్లో ప్రాథమికంగా 23,542 దరఖాస్తులను అర్హత ఉన్నట్లుగా గుర్తించారు. వాటిలో 17,492 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అర్హుల జాబితాలను ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ, వార్డు సభల్లో ప్రదర్శించనున్నారు. అక్కడ అర్హులను ఎంపిక చేయనున్నారు. కొత్త రేషన్ కార్డులకు అర్హులుగా ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాలను ఎంపీడీవోలు ఈనెల 25న కలెక్టర్ లాగిన్ నుంచి కమిషనర్‌కు అప్‌లోడ్ చేస్తారు. రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ ఆమోదం పొందిన తర్వాత లబ్ధిదారుల జాబితా కలెక్టర్ లాగిన్‌కు పంపించనున్నారు. ఈనెల 26న కొత్త కార్డులను అందజేస్తారు.

**మండలాల వారీగా దరఖాస్తుల వివరాలు**

కొత్త రేషన్ కార్డులు జారీ చేసేందుకు 23,542 దరఖాస్తులను క్షేత్ర స్థాయి పరిశీలనకు ఎంపిక చేశారు. వికారాబాద్ మండలంలో 682 దరఖాస్తులు, ధారూరులో 1,125, మర్పల్లిలో 1,208, మోమిన్‌పేట్‌లో 12, బంట్వారంలో 484, కోట్‌పల్లిలో 734, నవాబ్‌పేట్‌లో 794 దరఖాస్తులపై పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది పరిశీలన కొనసాగిస్తున్నారు. పరిగి మండలంలో 1,501, కులకచర్లలో 1,088, పూడూరులో 1,066, దోమలో 1,175 దరఖాస్తులు, కొడంగల్‌లో 1,068, దౌల్తాబాద్‌లో 1,396, బొంరాసపేట్‌లో 960, దుద్యాల్‌లో 629 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. తాండూరులో 1,546, బషీరాబాద్‌లో 1,506, యాలాలలో 1,202, పెద్దేముల్‌లో 1,491, చౌడాపూర్‌లో 697దరఖాస్తులపై పరిశీలన ప్రక్రియ కొనసాగుతోంది. మున్సిపాలిటీలైన తాండూరులో 1,193, వికారాబాద్‌లో 901, పరిగిలో 406, కొడంగల్‌లో 294 దరఖాస్తుల పరిశీలన కొనసాగుతోంది.

**మంత్రి ప్రకటనతో చిగురించిన ఆశలు**

ఆరేళ్లుగా కొత్త కార్డుల జారీ నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌రెడ్డి పాత రేషన్ కార్డులు తొలిగించమని, కార్డుల్లో కొత్త సభ్యులను చేర్చేలా చర్యలు తీసుకుంటామని శనివారం ప్రకటించడంతో దరఖాస్తుదారుల్లో ఆశలు చిగురించాయి.

# మహా.. హైదరాబాద్!

హైదరాబాద్ సిటీ, జనవరి 18: రాష్ట్ర రాజధాని నగరం మరింతగా విస్తరించనుంది. త్వరలో నిర్మాణం జరుపుకోనున్న రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్)ను కూడా దాటి ముందుకు వెళ్లనుంది. హైదరాబాద్‌తోపాటు మహానగర అభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ) పరిధిలో కేంద్రీకృతమైన అభివృద్ధిని మరిన్ని ప్రాంతాలకు విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా హెచ్ఎండీఏ పరిధిని పెంచి.. మరికొన్ని జిల్లాలను చేర్చాలని కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో ఆర్ఆర్ఆర్‌కు అవతల ఐదు కిలోమీటర్ల వరకు హెచ్ఎండీఏ పరిధి పెరగనుంది. తద్వారా.. ప్రస్తుతం 7,257 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న హెచ్ఎండీఏ పరిధి.. ఏకంగా 12 వేల నుంచి 13 వేల చదరపు కిలోమీటర్ల వరకు పెరిగే అవకాశాలున్నాయి. సుమారు ఐదారు వేల చదరపు కిలోమీటర్ల పరిధి అదనంగా పెరగనుంది. దాదాపు 17 ఏళ్ల తర్వాత హెచ్ఎండీఏ పరిధి పెరగనుండడంతో హైదరాబాద్‌ను ఆనుకొని ఉన్న పది జిల్లాల్లో అభివృద్ధి కొత్త పుంతలు తొక్కనుంది. ఇప్పటికే రీజినల్ రింగ్ రోడ్డు రాకతో శివారు ప్రాంతాల భూములకు డిమాండ్ పెరగగా.. హెచ్ఎండీఏ పరిధి పెరుగుతుండడం మరింత అభివృద్ధికి బాటలు వేయనుంది. త్వరలో హెచ్ఎండీఏ బోర్డులో, రాష్ట్ర క్యాబినెట్‌లో చర్చించి విస్తరణ ప్రతిపాదనల్ని ఆమోదించే అవకాశాలున్నాయి. హైదరాబాద్‌తోపాటు పరిసర ప్రాంతాల అభివృద్ధి కోసం 50 ఏళ్ల క్రితం ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హుడా)ని 650 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో ఏర్పాటు చేశారు. అనంతరం నగర విస్తరణకు అనుగుణంగా 2008లో హుడాను హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ)గా మార్పు చేస్తూ అప్పటి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దాంతో హెచ్ఎండీఏ పరిధి 7,257 చదరపు కిలోమీటర్లకు విస్తరించింది. అందులో హైదరాబాద్ జిల్లాతోపాటు ఉమ్మడి జిల్లాలైన రంగారెడ్డి, మెదక్, నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలు ఉన్నాయి. కాగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక జిల్లాల పునర్విభజనతో హెచ్ఎండీఏ పరిధి పెరగకపోయినా.. ఐదు జిల్లాలు ఏడు జిల్లాలుగా మారాయి. వీటిలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలున్నాయి. ఇక ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న షాద్‌నగర్.. రంగారెడ్డి జిల్లాలోకి రావడంతో మహబూబ్‌నగర్ జిల్లా హెచ్ఎండీఏలో లేకుండా పోయింది. దీంతో ప్రస్తుత హెచ్ఎండీఏ పరిధి.. ఏడు జిల్లాలు, 74 మండలాలు, సుమారు వెయ్యి గ్రామపంచాయతీలు, ఎనిమిది కార్పొరేషన్లు, 38కి పైగా మునిసిపాలిటీలతో కూడి ఉంది.

# ఉండవల్లి చేరుకున్న అమిత్ షా

కేంద్ర హెూం మంత్రి అమిత్ షా గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి నేరుగా ఉండవల్లి చేరుకున్నారు. ఆయనకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. సీఎం చంద్రబాబు నివాసంలో అమిత్ షాకు విందు ఏర్పాటు చేశారు. అంతకుముందు, అమిత్ షాతో చంద్రబాబు, పవన్ సమావేశమై పలు అంశాలపై చర్చించారు. చంద్రబాబు ఆతిథ్యమిస్తున్న ఈ విందు కార్యక్రమానికి కూటమి నేతలు కూడా హాజరు కానున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్రం భారీ ప్యాకేజి ప్రకటించిన మరుసటి రోజే అమిత్ షా రాష్ట్రంలో అడుగుపెట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# కేటీఆర్‌పై కేసు పెడితే రౌడీల్లా ప్రవర్తిస్తున్నారు

వరంగల్: ఓరుగల్లును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నగరంలో భద్రకాళి ట్యాంక్ బండ్, టెక్స్ టైల్ పార్క్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి వెల్లడించారు. వరంగల్ రీజియన్‌కు తెలంగాణ ఆర్టీసీ కేటాయించిన 112 ఎలక్ట్రిక్ బస్సుల్లో ఇవాళ(సోమవారం) 50 బస్సులను మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ప్రారంభించారు. హనుమకొండ బాలసముద్రం హయగ్రీవాచారి గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి బస్సులను ప్రారంభించారు. మరో 25 బస్సులను సంక్రాంతి లోపు, మిగతా వాటిని ఆ తర్వాత ప్రారంభిస్తామని పొంగులేటి తెలిపారు. అనంతరం హనుమకొండ కలెక్టరేట్‌లో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ముగ్గురు మంత్రులూ పాల్గొన్నారు.

# తిరుమలలో ఇటీవలి ఘటనలపై దృష్టి సారించిన కేంద్ర హెూంశాఖ

ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం తిరుమలకు సంబంధించి ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలపై కేంద్ర హెూంశాఖ దృష్టిసారించింది. కొన్ని రోజుల కిందట తిరుపతిలోని టోకెన్ జారీ కేంద్రాల వద్ద తొక్కిసలాట జరిగి ఆరుగురు మరణించడం తెలిసిందే. పెద్ద సంఖ్యలో భక్తులు గాయపడ్డారు. అటు, తిరుమలలో లడ్డూ కౌంటర్ వద్ద అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనల వెనుక కారణాలు తెలుసుకునేందుకు కేంద్ర హెూంశాఖ రంగంలోకి దిగింది. కేంద్ర హెూంశాఖ అడిషనల్ సెక్రటరీ సంజీవ్ కుమార్ జిందాల్ జనవరి 19, 20 తేదీల్లో తిరుమలలో పర్యటించనున్నారు. తిరుపతి తొక్కిసలాట ఘటన, లడ్డూ కౌంటర్ అగ్నిప్రమాదం వివరాలు తెలుసుకోనున్నారు. జిందాల్ తన పర్యటనలో టీటీడీ అధికారులతో భేటీ కానున్నారు. అనంతరం, కేంద్ర హెూంశాఖకు నివేదిక అందించనున్నారు.

## కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం ప్రారంభం



పోలవరం.. దశాబ్దాల ఆంధ్రుల కల. ఏళ్లకు ఏళ్లు గడిచిపోతున్నాయ్. ప్రభుత్వాలు మారుతున్నాయ్. కానీ ప్రాజెక్ట్ నిర్మాణం మాత్రం పూర్తి కాలేదు. అయితే ఈ ప్రాజెక్ట్ పూర్తి చేసే విషయంలో కీలక ముందడుగు వేసింది చంద్రబాబు సర్కార్. పోలవరం తమకు అత్యంత ప్రాధాన్యత. జనవరి నుంచి పనులు మొదలు పెడతాం. ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కిస్తామని మొదటి నుంచీ చెప్తూ వచ్చిన చంద్రబాబు.. చెప్పినట్టుగానే పోలవరాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. 2020 వరదల్లో కొట్టుకుపోయిన డయాఫ్రం వాల్ స్థానంలో కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టి.. ప్రాజెక్ట్‌ను రీ స్టార్ట్ చేసింది కూటమి ప్రభుత్వం. డయాఫ్రం వాల్ నిర్మాణ పనులను కాంట్రాక్టు సంస్థ ప్రారంభించింది. దీనికి సంబంధించిన భూమిపూజ, హెూమాన్ని కూడా నిర్వహించారు.

**ప్లాస్టిక్ కాంక్రీట్ మిశ్రమంతో డయాఫ్రమ్ వాల్**

వాస్తవానికి 2014లో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి చేసింది. అయితే 2020లో వచ్చిన వరదల కారణంగా డయాఫ్రంవాల్ దెబ్బతిన్నది. ఇసుక కోతకు గురై అగాథాలు ఏర్పడ్డాయి. ప్రస్తుతం వాటిని పూడ్చి, వైబ్రో కాంపక్షన్ విధానంలో గట్టిపరిచి కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని ప్రభుత్వం చేపడుతోంది. దీని కోసం 383 ప్యానెల్స్‌తో లక్ష క్యూబిక్ మీటర్లకు పైగా ప్లాస్టిక్ కాంక్రీట్ మిశ్రమంతో డయాఫ్రమ్ వాల్ నిర్మాణం జరగనుంది. ఈ డయాఫ్రం వాల్ నిర్మాణం కోసం జర్మనీ నుంచి ట్రెంచ్ కట్టర్లు, భారీ గ్రేబర్లు, డిశాండింగ్ యంత్రాలు కూడా వచ్చాయి. కొత్త డయాఫ్రం వాల్ కోసం 990 కోట్లు ఖర్చవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. 1396 మీటర్ల పొడవు.. ఒకటిన్నర మీటర్ల మందంతో కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కనిష్టంగా 20 మీటర్లు.. గరిష్టంగా 90 మీటర్ల లోతు నుంచి వాల్ నిర్మాణం చేపడతారు. పాత డయాఫ్రమ్ వాల్‌కు 6 మీటర్ల ఎగువన కొత్త నిర్మాణం చేపట్టింది కూటమి ప్రభుత్వం. డయాఫ్రం వాల్ సగం నిర్మాణం పూర్తి కాగానే సమాంతరంగా దాని పైన ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యాం నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం కార్యాచరణ షెడ్యూల్ జారీ చేసింది. కేంద్రం సాకారంతో పోలవరాన్ని రాష్ట్ర ప్రభుత్వం పట్టాలెక్కిస్తోంది. రెండేళ్లలోనే పోలవరాన్ని పూర్తి చేస్తామన్నారు సీఎం చంద్రబాబు. బనకచర్లకు పోలవరాన్ని అనుసంధానం చేస్తే రాష్ట్రానికి ఇబ్బందే ఉండదని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. వెంకటేశ్వరస్వామి పాదాల చెంతకు గోదావరి నీళ్లను తరలించి రాయలసీమ రుణం తీర్చుకోవడమే తన జీవిత ఆశయం అంటున్నారు సీఎం చంద్రబాబు. నదుల అనుసంధానంలో పోలవరం ప్రాజెక్టే అత్యంత కీలకం. ఈ పోలవరం పూర్తి కావాలంటే డయాఫ్రం వాల్ నిర్మాణం వేగంగా పూర్తి కావాలి. అందుకే అధికారంలోకి వచ్చిన 7 నెలల్లోనే కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. వీలైనంత త్వరగా ఈ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసిన జాతికి అంకితం చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తోంది చంద్రబాబు సర్కార్.

# పోలీస్ స్టేషన్లో లేడీ కానిస్టేబుల్ మొబైల్ మాయం




ఏదైనా వస్తువు చోరీ జరిగితే పోలీసులను ఆశ్రయిస్తాం.. దీంతో పోలీసులు రంగంలోకి దిగుతారు.. ఆధారాలను సేకరించి.. దొంగలను పట్టుకుంటారు.. చోరీ సొత్తు రికవరీ చేసి ఆ దొంగను కటకటాల వెనక్కు పంపుతారు. మరి పోలీసుల వస్తువులే చోరీకి గురైతే..? అది కూడా ఏకంగా పోలీస్ స్టేషన్ లోనే దొంగతనం జరిగితే..? అదే జరిగింది విశాఖ జిల్లాలోని ఓ పోలీస్ స్టేషన్లో.. మహిళా కానిస్టేబుల్ మొబైల్ ను నొక్కేశాడు ఓ వ్యక్తి..వివరాల్లోకి వెళ్తే.. జనవరి 13.. భోగి రోజు.. పండగ కావడంతో ఓ మహిళా కానిస్టేబుల్ దువ్వాడ పోలీస్ స్టేషన్ ఆవరణలో ముగ్గులు వేస్తోంది. ఇదే సమయంలో తన సెల్ ఫోన్ను టేబుల్ పై పెట్టింది. అయితే.. పెదగంట్యాడ మండలం నమ్మిదొడ్డి జంక్షన్ వద్ద పేకాట శిబిరం నడుస్తోంది. కొంతమందిని పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చారు పోలీసులు. దువ్వాడ పోలీస్ స్టేషన్లో పెట్టారు. అయితే ష్యూరిటీ కోసం పోలీస్ స్టేషన్‌కు వచ్చిన మానేపల్లి సత్యనారాయణ అనే వ్యక్తి.. చేతివాటం చూపించాడు. మొబైల్ ఫోన్‌తో మెల్లగా అక్కడ నుంచి జారుకున్నాడు. దీంతో మొబైల్ కోసం టేబుల్ పై చూసిన ఆ మహిళా కానిస్టేబుల్ అవాక్కయింది. అక్కడ పెట్టిన మొబైల్ కనిపించకపోవడంతో కంగారు పడింది. పోలీస్ స్టేషన్లో తన సిబ్బందికి అడిగింది. ఎవరు దగ్గర లేకపోవడంతో.. పోలీస్ స్టేషన్ ఆవరణలో వెతికింది. ఎక్కడా ఆ మొబైల్ కనిపించలేదు.సిబ్బంది అంతా కలిసి సిసి ఫుటేజ్ చెక్ చేయాలని నిర్ణయించారు. చెక్ చేసేసరికి.. సీసీ ఫుటేజ్ లో సెల్ఫోన్ ను మెల్లగా తస్కరించి జేబులో పెట్టుకుని జారుకున్న ఆ వ్యక్తి దృశ్యాలు రికార్డ్ అయ్యాయి. నిందితుడు వడ్లపూడి ప్రాంతానికి చెందిన సత్యనారాయణ అనే వ్యక్తిగా గుర్తించారు. అతడిని వెతికి పట్టుకొని మొబైల్ ఫోను స్వాధీనం చేసుకున్నారు. అయితే అప్పటికి సిమ్ కార్డును తీసి పడేసినట్టు గుర్తించారు. నిందితుడు పై కేసు నమోదు చేశారు పోలీసులు. పోలీస్ స్టేషన్లోనే చోరీ చేస్తాడా..? అది కూడా కానిస్టేబుల్ కు చెందిన సెల్ఫోన్..! వాడికి ఎంత ధైర్యం రా బాబు అంటూ అనుకున్నారు అదే పోలీస్ స్టేషన్లో ఉన్న సిబ్బంది.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ




ఆంధ్రప్రదేశ్ ప్రజల సెంటిమెంట్ అంశంగా మారిన విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ (రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్) ప్రైవేటీకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ఆ సంస్థను పునరుద్ధరించేందుకు ఉద్దీపన ప్యాకేజిని ప్రకటించడంపై ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. దాదాపు రూ. 35 వేల రుణభారం, నష్టాలతో సతమతమవుతున్న ఈ స్టీల్ ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం రూ. 11,440 కోట్ల ప్యాకేటీ కేటాయించింది. ఈ మొత్తం సరిపోదని, ఇది మొదటి ప్యాకేజి మాత్రమేనని కేంద్ర మంత్రులు కూడా స్పష్టం చేశారు. అయితే మొదటి ప్యాకేజితో ఆగస్టు వరకు సంస్థలోని 3 బ్లాస్టింగ్ ఫర్నేస్‌లను పనిచేయిస్తూ పూర్తిస్థాయి ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించడమే లక్ష్యమని, తద్వారా సంస్థలను లాభాల బాట పట్టిస్తూ మెల్లమెల్లగా అప్పులు తీర్చుకుంటూ పోతూ గాడిలో పెట్టాలన్నది తమ లక్ష్యమని కేంద్ర ఉక్కుశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ టీవీ9తో తెలిపారు. పూర్తిగా 100% కేంద్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన %=×చీూ%లో పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా ప్రైవేటీకరించాలని గతంలో నిర్ణయించిన కేంద్రం.. ఇప్పుడు తన నిర్ణయాన్ని మార్చుకుందని స్పష్టమవుతోంది. వ్యవసాయ రంగంలో సంస్కరణలు తీసుకొస్తూ 3 చట్టాలను తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వం రైతుల ఆందోళన నేపథ్యంలో వెనక్కి తగ్గి.. ఆ చట్టాలను ఉపసంహరించుకోవడం తెలిసిందే. మళ్లీ ఇప్పుడు విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ విషయంలో రెండోసారి తన నిర్ణయాన్ని కేంద్రం వెనక్కి తగ్గినట్టయింది.

# దళారుల బెడదకు చెక్..!



తిరుమల శ్రీ వెంకటేశ్వరుడు.. ఆపద మొక్కుల స్వామి. అందుకే క్షణం పాటు వెంకన్న దర్శనం దొరికితే చాలు అన్నది భక్తుల ఆశ. అందుకే ఎన్నో వ్యయ ప్రయాసలు లెక్క చేయక శ్రీవారి దర్శనం కోసం పరితపిస్తారు. అయితే భక్తుల అవసరం తిరుమల కొండలో కొందరు దళారీలకు ఆదాయ వనరుగా మారిపోతుంది. భక్తులను దర్శనం వసతి కల్పిస్తామంటూ బురిడీ కొట్టించే కొందరు దళారీలు తిరుమల కొండపై దండా కొనసాగిస్తున్నారు. భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నారు. భక్తులను వరుసగా మోసగిస్తున్న దళారీల భరతం పడుతున్న విజిలెన్స్ వింగ్ కొరడా ఝులిపిస్తోంది. ఇందులో భాగంగానే మూడ్రోజుల క్రితం ఇంటి దొంగల చేతివాటాన్ని గుర్తించింది. రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన నకిలీ టికెట్లతో భక్తులకు స్వామి వారి దర్శనం చేయించిన దళారీలను పట్టుకుంది. అనుమానంతో వైకుంఠ క్యూ కాంప్లెక్స్ వద్ద కొందరు భక్తులను విచారించిన విజిలెన్స్ వింగ్ ముఠా గుట్టురట్టు చేసింది. అగ్నిమాపక సిబ్బంది మణికంఠ సహాయంతో నకిలీ టికెట్లను తయారు చేస్తున్న వైనం బయట పెట్టింది. హైదరాబాద్, పొద్దుటూరు, బెంగళూర్ భక్తులు సుమారు 11 మంది నుంచి రూ 19 వేలు వసూలు చేసిన ఇంటి దొంగలను పట్టుకుంది విజిలెన్స్ విభాగం. తిరుపతికి చెందిన టాక్సీ డ్రైవర్లు శశి, చెన్నై జగదీష్, అగ్నిమాపక శాఖలో పనిచేసే ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ మణికంఠ, కౌంటర్ సిబ్బంది లక్ష్మీపతి, మరో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ భాను ప్రకాష్ లను విచారించిన విజిలెన్స్ వింగ్, తిరుమల 1 టౌన్ పీఎస్ లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తుండగా రెండ్రోజుల క్రితం తిరుమలలో మరో దళారీ దందా ను విజిలెన్స్ వింగ్ బయట పెట్టింది.దర్శనం, వసతి పేరుతో బెంగుళూరుకు చెందిన భక్తుల నుంచి రూ 1.31 లక్షలు వసూలు చేసిన వేణుగోపాల్ అనే దళారీ బాగోతాన్ని బయట పెట్టింది. భక్తుల నుంచి డబ్బులు కాజేసిన వేణుగోపాల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకోవడంతో మోసం వెలుగులోకి వచ్చింది. శ్రీవారి దర్శనం కోసం 16న బెంగళూరు భక్తులను తిరుమలకు రమ్మని చెప్పిన దళారీ వేణుగోపాల్ అసలు రంగు వాళ్ళకు కొండకు చేరాక బయట పడింది. మొసపోయినట్లు గుర్తించిన బెంగుళూరు చెందిన 7 మంది భక్తులు టీటీడీ ఉద్యోగి నంటూ పరిచయం చేసుకున్న వేణుగోపాల్ మోసగించినట్లు నిర్ధారించుకున్నారు.

దీంతో టీటీడీ విజిలెన్స్ సిబ్బంది వద్ద మొరపెట్టుకున్నారు. ఈ మేరకు భక్తుల ఫిర్యాదుతో వెలుగులోకి వేణుగోపాల్ ఘరానా మోసం బయటపడగా ఈ మేరకు విజిలెన్స్ అదికారులు విచారణ చేపట్టారు. గతంలోనూ వేణుగోపాల్ ఇలాంటి మోసాలకు పాల్పడినట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు. ఈ మేరకు తిరుమల -1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదయింది. ఇలా తిరుమలలో భక్తులను మోసగిస్తున్న దళారీల దందాకు చెక్ పెడుతున్న విజిలెన్స్ వింగ్ టెక్నాలజీని వినియోగించి భక్తులను మోసగిస్తున్న దొంగల ముఠాల భరతం పడుతోంది.

# వెనుకనుంచి ఢీకొట్టిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు

పొగ మంచు ప్రాణాలు తీస్తోంది.. హైదరాబాద్ టు విజయవాడ నేషనల్ హైవేపై తాజాగా.. మరో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.. రెండు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు ఢీకొని.. ఇద్దరు మరణించారు.. ఎదురుగా వెళ్తున్న బస్సును.. వెనుకనుంచి వస్తున్న మరో బస్సు ఢికొట్టింది.. ఈ ప్రమాదం సూర్యాపేట ఇంజనీరింగ్ కాలేజీ దగ్గర చోటుచేసుకుంది.. 65 మలుపు దగ్గర ట్రావెల్స్ బస్సులు ఢీకొట్టుకున్నాయి. యోలో ట్రావెల్స్ బస్సును.. జింగ్ ట్రావెల్స్ బస్సు వెనుక నుంచి ఢీ కొట్టింది.. ప్రమాదం ధాటికి జింగ్ ట్రావెల్స్ బస్సు ఎదుట అద్దంలో నుంచి క్లీనర్ ఎగిరి బస్సు కింద పడ్డాడు.. దీంతో అతను అక్కడికక్కడే మరణించాడు.. మృతుడు క్లీనర్ సాయిగా గుర్తించారు.. అయితే.. యోలో బస్సులో కూడా మరో ప్రయాణికుడు గుండెపోటుతో మృతిచెందాడు.. ఈ ఘటనలో ఐదుగురు ప్రయాణీకులకు గాయాలయ్యాయి.. సమచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.. క్షతగాత్రులను సూర్యాపేట జనరల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.పొగమంచు, అతివేగం, నిద్రమత్తు కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. అయితే.. గుండెపోటుతో మరణించిన వ్యక్తి పేరు తెలియాల్సి ఉంది.. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# సింగన్నపాలెం గ్రామంలో సంక్రాంతి సంబరాలు

**– జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్ల. జయరాం.**



ఆమదాలవలస, ` జనవరి 18 (తెలంగాణ సేన ప్రతినిధి):సింగన్నపాలెం గ్రామంలో సంక్రాంతి రోజున సంక్రాంతి సంబరాలు సందర్భంగా పదవ తరగతి ప్రధమ స్థానం కొల్ల. వికాస్, ద్వితీయ స్థానం పొగిరి. ప్రకాష్, ఇంటర్ ప్రధమ సంవత్సరం ప్రథమ స్థానం కొల్ల. ధరణి, ఇంటర్ ద్వితీయ సంవత్సరం ప్రథమ స్థానం తులగాపువు. పరిమళ, ద్వితీయ స్థానం గేదెల. రామాక్రాంతి విద్యార్థులుకి ప్రోత్సహిస్తూ ప్రతీ సంవత్సరం ఆనవాయతిగా ప్రైజ్ మనీ ఇవ్వడం జరుగుతుంది ,దీనికి జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్ల. జయరాం స్పాన్సర్ మరియు రిటైర్డ్ ప్రిన్సిపాల్ మరియు సింగన్నపాలెం నీటి సంఘ చైర్మన్ టంకాల. శ్రీనివాస్ రావు ఆర్థిక సహకారం తో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకి ప్రైజ్ మనీ బహుకరించడం జరిగింది. గేదెల. గోవిందరావు టీచర్ ఇంటర్ సెకండ్ ఇయర్ ప్రధమ స్థానం వచ్చిన వాళ్లకి సైంటిఫిక్ కాల్క్యులేటర్ అంద చేసారు. భరత నాట్యం లో రాష్ట్ర లెవెల్ గుర్తింపు తెచ్చిన రుంకు. గీతికా కి సన్మానం, ఎస్ ఎస్ బి లెఫ్టినెంట గా సెలక్ట్ ఐనా రుంకు. సోను కి సన్మానం,లుకలాపు సాయి మనోజ్నా,ప్రజ్ఞ కాలభైరవ అష్టకం ,శంకరచార్య గరుడ గమన శ్లోకాలు వినిపించడం జరిగింది. అలాగే ముగ్గులు పోటీలో నిర్వహించడం జరిగింది, ముగ్గులు పోటీలో ప్రథమ స్థానం కొల్ల సుమలత, ఢిల్లీశ్వరి, ద్వితీయ స్థానం కొల్ల శ్రీ లక్ష్మి, కరణం కృష్ణవేణి, కొల్ల గాయత్రి,తృతీయ స్థానం గేదెల గాయత్రి, చామంతి, లక్ష్మి నాలుగ వ స్థానం కొల్ల లక్ష్మి, కరణం క్రిష్ణవేణి, కొల్ల గాయత్రి, ఐదు వ స్థానం గిరడ పద్మావతి ఆరువ స్థానం సైరిగాపు శిరీష, లిసిత ఏడు వ స్థానం గిరడ ప్రసన్న కు గేదెల వెంకట్రావు (జగన్నాధం, రామినాయుడు, గోవింద్ (ఐటీబీపీ ) )బ్రదర్స్ మరియు కొల్ల జయరాం ప్రైజ్ మనీ వాళ్ల చేతులు మీదగా అందచేశారు. ఈ కార్యక్రమంకి జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్థిక సహకారం తో ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ మరియు రిటైర్డ్ హెడ్ మాస్టర్ గేదెల ముఖలింగం, జనసేన పార్టీ బూర్జ మండలం ప్రధాన కార్యదర్శి తులగాపు మౌళి,వివిధ డిపార్ట్మెంట్లుకి సంబందించిన గవర్నమెంట్ ఎంప్లాయిస్, రుంకు నీలం నాయుడు,ధన్నానా వెంకటరావు,టంకాల రామకృష్ణ,సైరిగాపు సురేష్, గిడిజల లింగం నాయుడు, గిడిజలా రాంబాబు,తులగాపు అప్పలనాయుడు,కిల్లనా నరేష్,తులగాపు గౌతమ్,రుంకు బాబు రావు,సైరిగాపు రాంబాబు,లావేటి త్రివిక్రమ్ , తులగాపు త్రినాథరావు గ్రామ పెద్దలు, యువత, ప్రజలు, మహిళలు, ఆడపడుచులు అందరు పాల్గొని సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటినట్టు సింగన్నపాలెం గ్రామం లో వేడుకలు జరుపుకున్నారు.

# విశాఖ 'ఉక్కు'కి ప్రత్యేక ప్యాకేజీతో జీవం వచ్చింది

**– చంద్రబాబు వల్ల ఇది సాధ్యపడింది : డా. కంచర్ల**



విశాఖదక్షిణం, జనవరి 18 (తెలంగాణ సేన ప్రతినిధి):విశాఖ ఉక్కుని నష్టాల నుంచి కాపాడేందుకు కేంద్రప్రభుత్వం రూ.11,500 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించడం ద్వారా మళ్లీ విశాఖ ఉక్కుకి జీవం వచ్చిందని ప్రముఖ సినీ నిర్మాత, ఉపకార్ ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్, టిడిపి నాయకులు డా.కంచర్ల అచ్యుతరావు సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన విశాఖలో మీడియాకి ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు నేతృత్వంలో కేంద్రానికి విశాఖ స్టీల్ పరిస్థితి వివరించడం ద్వారా మాత్రమే ఇది సాధ్య పడిందన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రత్యేక ప్యాకేజీ ద్వారా స్టీల్ ప్లాంట్ నష్టాల భారి నుంచి బయట పడటంతోపాటు, ప్లాంట్ అభివృద్ధికి కూడా దోహద పడే అవకాశాలున్నాయన్నారు. విశాఖ స్టీలు ప్లాంట్ కారణంగా ప్రత్యక్షంగా.. పరోక్షంగా ఎన్నో వేల మంది జీవనోపాది పొందుతున్నారన్నారు. అలాంటి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో ఇంత కాలం ఆందోళనలు జరిగినప్పటికీ కేంద్రం ఉక్కు విషయంలో చంద్రబాబు వినతి మేరకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించం ద్వారా మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయన్నారు. ఉక్కు కర్మాగారంలో పనిచేస్తున్నవారికి పెండింగ్ జీతాలు ఇవ్వడంతోపాటు, ఉద్యోగుల సమస్యలు కూడా పరిష్కారం అయ్యే అకాశాలు కనిపిస్తున్నాయన్నారు. ప్రైవేటు పరం అయిపోతుందని అంతా భావించిన తరుణంలో, కేంద్రం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించడం ద్వారా విశాఖ ఉక్కుకి ఏం ఢోకా లేదనే సంకేతం ఇచ్చినట్టు అయ్యిందని డా.కంచర్ల అచ్యుతరావు పేర్కొన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ ల సారథ్యంలో విశాఖ ఉక్కు ఇక డోకా లేకుండా పనిచేయడంతోపాటు.. మళ్లీ పూర్వ వైభవం రానుందని డా.కంచర్ల అచ్యుతరావు ఆశాభావం వ్యక్తం చేశారు.

# 25 వార్డులో పర్యటించిన జీవీఎంసీ కమిషనర్



విశాఖదక్షిణం, జనవరి 18 (తెలంగాణ సేన ప్రతినిధి): మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ 3వ జోన్ 25వ వార్డు పరిధిలోని అపూర్వ ఆసుపత్రి, కనకమ్మ వారి వీధి, రాజేంద్రనగర్ తదితర ప్రాంతాలలో కార్పొరేటర్ సారిపల్లి గోవిందతో కలిసి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్, స్థానిక ప్రజలు, అపూర్వ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ఏఎన్ మూర్తి వార్డులోని పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అపూర్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశాన్ని ప్రజల ఆహ్లాదం కొరకు పార్కు కింద అభివృద్ధి పరచాలని, పార్కు అభివృద్ధికి స్వచ్చందంగా సహకరిస్తామని స్థానిక ప్రజలు కమిషనర్ దృష్టికి తీసుకురాగా కమిషనర్ స్పందిస్తూ పార్కు స్థలము యొక్క పూర్తి వివరాల తో కూడిన నివేదికను అందించాలని జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్ ను ఆదేశించారు. అపూర్వ ఆసుపత్రి వద్ద ఉన్న ఖాళీ ప్రదేశం లో వ్యర్థాలు అధికంగా ఉన్నాయని వాటిని తొలగించాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ ను ఆదేశించారు. కనకమ్మ వారి వీధి వద్ద ఉన్న సులాభ్ కాంప్లెక్స్ ను పరిశీలించి రోజుకు ఎంతమంది ప్రజలు సులాభ్ కాంప్లెక్స్ ను వినియోగిస్తున్నారో నివేదిక ఇవ్వాలని, సులాభ్ కాంప్లెక్స్ కు అవసరమగు మేరకు మరమ్మత్తులు చేపట్టి మౌళిక వసతులను కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రాజేంద్రనగర్ పరిధిలోని రెల్లి వీధి నుండి బుల్లయ్య కాలేజ్ ప్రధాన రహదారికి అనుసంధానం చేయాలని కార్పొరేటర్ కోరగా రహదారి హెల్త్ డిపార్ట్మెంట్ పరిధిలో ఉన్నందున రోడ్డు విస్తరణకు వారికి లేఖను పంపాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. అలాగే సమీపంలో ఉన్న అన్నా క్యాంటీన్ ను సందర్శించి నిత్యం ఎంతమంది పేదలు భోజనం చేస్తున్నారని ఆరా తీశారు. పక్కనే ప్రాంతీయ నేత్ర ఆసుపత్రి ఉన్నందున దాదాపు రోజుకు 400 మంది ప్రజలు అన్నా క్యాంటీన్ ను వినియోగించుకుంటున్నారని, వృద్దులు, వైద్యానికి వస్తున్న వారి కొరకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయాలని కమిషనర్ ఆదేశించారు. అనంతరం వార్డులో పారిశుధ్య పనులు సరిగా నిర్వహించటం లేదని శానిటరీ ఇన్ స్పెక్టర్ సన్యాసి నాయుడు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో జీవీఎంసీ అసిస్టెంట్ సిటీ ప్లానర్ మధుసూదన్ రావు, ఏఎంఓ హెచ్ బి.ప్రసాద్ రావు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, కార్యనిర్వహక ఇంజనీర్లు, శానిటరీ ఇన్ స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు కర్మాగారం కు కేంద్రం ప్యాకేజీ ప్రకటించిన సందర్భంగా సంబరాలు చేసిన టిడిపి శ్రేణులు

జనవరి 18 (తెలంగాణ సేన ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన టిడిపి నాయకులు.ల ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ రాష్ట్ర ఎన్టీఆర్ వైద్యశాల చైర్మన్ సీతం రాజు సుధాకర్ మాట్లాడతూ విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో సీఎం చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషి ఫలించి విశాఖ ఉక్కు పరిశ్రమకు రివైవల్ ప్యాకేజీ కింద కేంద్ర ప్రభుత్వం 11,500 కోట్లు ప్రకటించిందని చెప్పారు గత వైసీపీ ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ పరిరక్షణ పై కనీసం దృష్టి పెట్టలేదు.జగన్ సొంత ప్రయోజనాలు కోసం కేంద్రంతో సంప్రదింపులు జరిపారు తప్ప ఒక్కసారి స్టీల్ ప్లాంట్ కోసం మాట్లాడలేదు.గత ఐదేళ్లలో వైసిపి ప్రజలకు మేలు చేసే ఒక్క పని చేయలేదు. నాకు ఎంత మీకు ఎంత అన్నచందంగా గత ఐదు సంవత్సరాలు వైసిపి ప్రభుత్వం పాలన సాగింది అని ఎద్దేవా చేశారు. సైకో పాలన నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడిప్పుడే తెరుకుంటుంది అని అన్నారు విశాఖ స్టీల్ ప్లాంట్ కు ప్యాకేజీని ప్రకటించిన కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు .కార్పొరేటర్లు విల్లూరి భాస్కరరావు , ఉరుకుటి నారాయణరావు , వార్డు అధ్యక్షులు బంటుపల్లి సూర్యనారాయణ ఉరుకుటి గణేష్ , ఐతా మధు, కోరాడ చిన్న , బంగారు రవి శంకర్, సారిపల్లి మహేష్, గణపతి, ముక్కి రామకృష్ణ , షేక్ జుబేర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యాలయం ఆవరణలో బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు

# దొరగూడ కువిద్యుత్ సౌకర్యం కల్పించాలి

**– సర్పంచ్ త్రినాధ్**



ముంచంగిపుట్టు జనవరి 18 (తెలంగాణ సేన ప్రతినిధి): దొర గూడకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని లక్ష్మీపురం సర్పంచ్ శ్రీనాథ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన ఎంపీటీసీ వి.సాదురామ్,ఉప సర్పంచ్ అర్లబు.సత్యంతో కలిసి దొరగుడ గ్రామంలో సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో వారి సమస్యలు తెలుసుకోన్నారు. గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలనీ,ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాలని,అంగన్వాడీ కేంద్రం మంజూరు చేయాలని,పాఠశాల భవనం నిర్మాణం చేయాలని గ్రామస్తులు సమస్యలను సర్పంచ్ కు వివరించారు,ఈ సందర్భంగా సర్పంచ్ కొర్రా.త్రినాధ్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ద్వారా పనులు జరుగుతున డబ్ల్యు,బి.ఎం రోడ్డు పర్యవేక్షణ కోసం రావడం జరిగిందని,అలాగే మల్టి పర్పస్ కమ్యూనిటీ హాలు నిర్మాణ పనులు తోటలోనే ప్రారంభం చేస్తామని తెలిపారు,మీరు తెలియజేసిన సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు, ఇందులో గ్రామస్థులు కె.లక్ష్మణ్,కె.సాంబ్రా,వి. సురేష్ పాల్గొన్నారు,

# విశాఖ దక్షిణ నియోజకవర్గం లో పతంగి వలన ప్రాణాపాయం




విశాఖ దక్షిణం,జనవరి 18 (తెలంగాణ సేన ప్రతినిధి): ఆర్కే బీచ్ ప్రధాన మార్గంలో శుక్రవారం సాయంత్రం ఘటన చోటుచేసుకుంది ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వాహనదారుడికి పతంగ జోరికి మాంజా దారం హవా హెల్మెట్ కూడా రక్షణ ఇవ్వలేకపోయింది. హెల్మెట్ సేఫ్టీ గ్లాస్ నీ కట్ చేసుకుని మరి మాంజా దారం జోరు చూపింది. ఫలితంగా ద్విచక్ర వాహనదారుడు ముక్కు కట్టయిపోవడంతో భారీగా రక్తస్రావం జరిగింది పండుగ వాతావరణం కావడంతో విశాఖ ఆర్కే బీచ్ పరిసర ప్రాంగణాలలో పతంగుల జోరు కొనసాగుతోంది పతంగి ఎగిరేందుకు వాడిన మాంజా దారాలు ప్రాణాప్రాయ స్థితికి చేరుస్తున్నాయని ఇంతకు మునిపే ఎన్నో సంఘటనలు చోటు చేసుకున్న ఆహ్లాదం వెనుక విషాదాన్ని ప్రజలందరూ గుర్తించడం లేదు. హుటాహుటిన స్థానికులు స్పందించి ( క్షతగాత్రున్ని ) ద్విచక్ర వాహనదారున్ని కార్పొరేట్ హాస్పిటల్ కి తీసుకెళ్లినట్లు సమాచారం

# ఉపాధి కూలీలకు పని దినాలు, వేతనం పెంచాలి



ముంచంగి పుట్టు, జనవరి 18 (తెలంగాణ సేన ప్రతినిధి): అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగి పుట్టు మండలం, వన గుమ్మ పంచాయతీ వన గుమ్మ గ్రామం లో, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశంలో, ఉపాధి కార్మికులతో (సిఐటియు) మండల కార్యదర్శి, కె శంకర్ రావు కార్మికులతో మాట్లాడుతూ ఉపాధి హామీ కూలి 250 రోజులు కల్పించి, 600 రూపాయలు వేతనాలు ఇవ్వాలని, ఉపాధి కార్మికుల సమస్య చాలా తీవ్రంగా ఉందని వెంటనే కూటమి ప్రభుత్వం స్పందించి, పని ప్రదేశం లో మెడికల్ కిట్, టెంటు ప్రమాద బీమా సౌకర్యం, పనిముట్లు ఇప్పించాలని 15 రోజులకు వేతనాలు అందించాలని కోరుతూ నిరసన వ్యక్తం చేసారు, అనంతరం గతంలో పని ప్రదేశంలో, ప్రమాద బీమా సౌకర్యం మెడికల్ కిట్లు టెంటు పనిముట్లు ఇచ్చేవారని, ఇప్పుడు అటువంటి సౌకర్యం లేకపోవడంతో, ఉపాధిహామీ కూలీలు కు తీవ్రమైన నష్టం జరుగు తుందని కూలీలకు తెలిపారు, ఈ కార్యక్రమం లో ఎస్ చండల్, ఎస్ సంతన్న, ఎన్ దుంబురు, ఎస్ సుఖ్ దేవ్, పాల్గొన్నారు.

# నేడు గుంటి కొత్తూరులో శ్రీ అలభయాంజనేయ స్వామి తీర్థం



చీడికాడ జనవరి 18 (తెలంగాణ సేన ప్రతినిధి):అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని గుంటి కొత్తూరు లో శనివారం శ్రీ అభయాంజనేయ స్వామి తీర్థ మహోత్సవం జరుగుతుందని నిర్వాహకులు రెడ్డి దేముడు నాయుడు తెలిపారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి ఏడాది ఈ తీర్థమును జనవరిలో నిర్వహించడంజరుగుతుందన్నారు. తీర్థం సందర్భంగా ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు,జరుగుతాయన్నారు. రాత్రికి వ్యాఖ్యాత ఝాన్సీ పాల్గొని కార్యక్రమం జరుగుతుందన్నారు.

# ఆదర్శమూర్తి జ్యోతిబసు



విశాఖ దక్షిణం, జనవరి 18 (తెలంగాణ సేన ప్రతినిధి): సిపిఎం మొదటితరం నాయకులు, పశ్చిమబెంగాల్ పూర్వ ముఖ్యమంత్రి జ్యోతిబసు ఆదర్శమూర్తి అని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్ కొనియాడారు. జ్యోతిబసు 15వ వర్ధంతిని సిఐటియు విశాఖ జిల్లా కార్యాలయంలో శుక్రవారం జరిపారు. జ్యోతిబసు చిత్రపటానికి సీనియర్ నాయకులు వై.రాజు, కుమార్లు పూలమాల వేసి నివాలర్పించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి రైల్వే కార్మికులకు యూనియన్ స్థాపించి వారి సమస్యల పరిష్కారానికి జ్యోతిబసు కృషిచేసారన్నారు. తరువాత కాలంలో స్వాతంత్ర్యోద్యం జరుగుతున్న నేపథ్యంలో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా ఉద్యమిస్తూ బెంగాల్లో కార్మికవర్గాన్ని, రైతాంగాన్ని ఐక్యం చేసి అనేక పోరాటాలకు నాయకత్వం వహించారన్నారు. సిపిఎం పార్టీ ఆలిండియా పొలిట్‌బ్యూరోలో నవరత్నాల్లో జ్యోతిబసు ఒకరన్నారు. 1977 బెంగాల్ శాసనసభ ఎన్నికల్లో సిపిఎం, ఇతర వామపక్ష పార్టీలు విజయం సాధించడంతో జ్యోతీబసు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి 22 ఏళ్ళు సుదీర్ఘం కాలంపాటు ఉన్నారన్నారు. నాటి సిపిఎం బెంగాల్ ప్రభుత్వం భూమిలేని రైతులకు భూమి పంపిణీచేయడం, రైతుల పంటకు గిట్టుబాటు ధరకల్పించడం, రైతుల నుండి పంటను కొని ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు 35 కేజీల బియ్యం, 16 రకాల నిత్యావసర వస్తువులు పంపిణీ చేపట్టి దేశంలోనే నెంబర్‌వన్ పరిపాలనదక్షుడిగా పేరొందారన్నారు. దేశంలో అనేక చోట్ల మతఘర్షణలు జరిగినప్పటికీ బెంగాల్‌లో ఒక మత ఘర్షణలేకుండా ప్రజల ఐక్యతను నెలకొల్పారన్నారు. వ్యవసాయరంగంలో అభివృద్ధి సాధించారన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పనకోసం చిన్న మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సాహానికి బాటలు వేసారన్నారు. నేడు వామపక్ష ప్రభుత్వం లేని లోటు ప్రజలు, కార్మికవర్గం గ్రహిస్తుందన్నారు. బిజెపి, తృణమూల్ కాంగ్రెస్‌లు ప్రజలపైన, రైతులపైన, మైనార్టీలపై దాడులకు పూనుకోవడమే కాకుండా నిర్భంధాలతో పరిపాలన సాగిస్తోందన్నారు. బెంగాల్‌లో వామపక్ష కార్యకర్తలపై అక్కడ తృణమూల్ కాంగ్రెస్, బిజెపి దాడులు చేస్తున్నప్పటికీ వాటిని తట్టుకొని నిలబడుతున్నారంటే మార్క్సిజం, లెనినిజం యొక్క సిద్ధాంతాన్ని కార్యకర్తలకు జ్యోతిబసు నింపడంతో పాటు ఆయన స్ఫూర్తితో నిలబడుతున్నారన్నారు. ఆయన ఆశయసాధనంటే నేడు దేశంలో జరుగుతున్న మతఘర్షణలకు, కార్మిక, కర్షకులపై దాడులకు వ్యతిరేకంగా ఉద్యమించడమేనన్నారు. ఈ కార్యక్రమంలో వై.రాజు,వి.కృష్ణారావు కామేశ్వరరావు, ఎం.ప్రదీప్, వి.ఎన్.కుమార్, కె.కుమారి, కొండమ్మ, చంద్రమౌళి, ఎం.నూరీడు, లక్ష్మీపతి,శివ,,భారతి,గణేష్,నరసింగరావు, పట్టాభిలు పాల్గొన్నారు.

# 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు పటిష్ఠ ఏర్పాట్లు.





కాకినాడ, జనవరి 18 (తెలంగాణ సేన ప్రతినిధి): ఈ నెల 26న కాకినాడ పోలీస్ పేరేడ్ గ్రౌండ్ లో జరగనున్న 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్టమైన విస్తృత ఏర్పాట్లు చేయాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలోని వివేకానంద సమావేశ మందిరంలో గణతంత్ర దినోత్సవ సన్నాహక ఏర్పాట్లపై జిల్లా అధికారులతో ఆయన.. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాతో కలిసి సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ ఉదయం 9.గం.లకు కాకినాడ పోలీస్ పేరేడ్ గ్రౌండ్ లో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొననున్న దృష్ట్యా పటిష్టమైన బందోబస్తుతో పాటు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ వేడుకలకు హాజరయ్యే ప్రముఖులతో పాటు ప్రతి ఒక్కరికీ తగిన సీటింగ్ ఏర్పాట్లు, ఇతర అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ పేరేడ్ ప్రాంగణంలో తగిన త్రాగునీటి వసతి, పారిశుద్ధ్య నిర్వహణ, భారీ కేడింగ్, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆయన ఆదేశించారు. వివిధ శాఖల వారీగా చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. తొలుత డీఆర్వో జె.వెంకటరావు వివిధ శాఖల వారీగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై వివరించారు. వాటిలో ముఖ్యంగా పోలీస్ శాఖ తరపున పోలిస్ పేరేడ్ గ్రౌండ్ లోపల వెలుపల చేపట్టవలసిన బందోబస్తు ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ వంటి ఏర్పాట్లపై సూచనలు జారీ చేశారు. సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా ముఖ్య అతిధి వారి గణతంత్ర దినోత్సవ సందేశం తయారీ మరియు ప్రచురణతో పాటు సరిపడిన ప్రతులు సిద్ధం చేసి అందరికీ పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా పటిష్టమైన పబ్లిక్ అడ్రస్ సిష్టం, మీడియా లైవ్ కవరేజ్ కి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు వివిధ శాఖలకు సంబంధించిన శకటాల ప్రదర్శనకు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ప్రధాన వేదిక అలంకరణ ఇతర ఏర్పాట్లు సహా స్టేడియంలో ఇతర వసతులపై తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్, కాకినాడ రూరల్ తహసీల్దార్ లను ఆదేశించారు. వివిధ శాఖలవారీగా చేయాల్సిన ఏర్పాట్లపై సకాలంలో తగు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. సమావేశంలో ఏఆర్ అదనపు ఎస్పీ ఎస్. శ్రీనివాస రావు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి పనితీరుపై ఎమ్మెల్యే ఆరా



జనవరి 18 (తెలంగాణ సేన ప్రతినిధి): వి మాడుగుల మాడుగుల ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది పనితీరుపై ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆసుపత్రి పనితీరుపై సూపర్డెంట్ బి చంద్రశేఖర నీ ప్రశ్నించారు ఆసుపత్రి సిబ్బంది పనితీరు బాగోలేదని అగ్ర వ్యక్తం చేశారు పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు అభివృద్ధి కమిటీ సభ్యులుగా మాడుగులకు చెందిన మండల సాయిరాం లెక్కలు కాశి బాబు వత్తల ఝాన్సీని ఎమ్మెల్యే కు సూపర్డెంట్ పరిచయం చేశారు కేజీ పురం ఆసుపత్రి బాగుందని మాడుగుల ఆసుపత్రి పనితీరు బాలేదని ఆయన అన్నారు ఆసుపత్రికి దంత వైద్యులు అవసరమని సూపర్డెంట్ ఎమ్మెల్యే ని కోరారు ఈ సమావేశానికి సానిటేషన్ కాంట్రాక్టర్ ఎందుకు రాలేదని ప్రశ్నించారు వెంటనే వేరే కాంట్రాక్టర్ నియమించాలని ఆదేశించారు ఆసుపత్రిలో డెలివరీ ఎలా జరుగుతున్నాయని హెడ్ నర్స్ ప్రసన్న ప్రశ్నించారు డెలివరీ ఇంకా పెంచాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెంకట రాజారాం అద్దిపల్లి జగ్గారావు పుప్పాల అప్పలరాజు ఆసుపత్రి సిబ్బంది మరి కొంతమంది నాయకులు పాల్గొన్నారు

# జవాన్ పెమ్మిరెడ్డి సూర్య ప్రకాష్ రావు విగ్రహానికి వర్ధంతి రోజున నివాళులర్పించిన. టిడిపి నేత యేదుపాటి రామయ్య.



జయవాడ పశ్చిమ నియోజకవర్గం జనవరి 18 (తెలంగాణ సేన ప్రతినిధి):: 42 వ డివిజన్ హౌసింగ్ బోర్డ్ కాలనీ పెమ్మిరెడ్డి సూర్యప్రకాష్ రావు త్రికోణ పార్కులో కీర్తిశేషులు పెమ్మిరెడ్డి సూర్య ప్రకాష్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిచ్చి దేశానికి సేవ చేసి జమ్మూ కాశ్మీర్ భారముల్ల లో 2002 జనవరి 17 తారీఖున వీర మరణం పొందారు అతని తల్లిదండ్రులని అతని సేవలను గుర్తించుకొని ఈరోజు అతని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు..ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు అందే మేరీ, సీత చంద్రశేఖర్, యనమల కాళిదాసు, కోడెబోయిన స్రవంతి, తెలుగు యువత యువత నాయకులు కాశీ విశ్వనాథ్, బ్రహ్మారెడ్డి, మీరావళి, పవన్, గజపతి, ముప్వ విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు

# జూన్ నుండి ఎయిర్ కేరళ సేవలు ప్రారంభం

నేడుంబస్సేరి : జూన్‌లో ఎయిర్ కేరళ దేశీయ విమాన సేవలను ప్రారంభించనుంది. 76 సీట్ల గల విమానం సేవలు కొచ్చి నుండి మొదట ప్రారంభించనున్నారు. కొచ్చి విమానాశ్రయం ఎయిర్ కేరళ కేంద్రంగా ఉంది. మొదటి దశలో ఐదు విమానాలను లీజుకు తీసుకున్నారు. ఈ మేరకు విమానాలను అందించడానికి ఐరిష్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుంది.

రెండేళ్లలోపు 20 విమానాలను కొనుగోలు చేయాలని ఎయిర్ కేరళ లక్ష్యంగా పెట్టుకుంది. ఎయిర్ కేరళ డ్రైవర్లు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విమానాలను పొందడానికి కొరత లేదని, పైలట్ల కొరత అని తెలిపారు. దక్షిణ భారతదేశంలోని చిన్న పట్టణాలకు విమానాలను నడపడమే లక్ష్యమని తెలిపారు. కనీస రేటు వసూలు చేస్తామని అధికారులు




తెలిపారు. కొచ్చి విమానాశ్రయంలో జరిగిన హబ్ ప్రకటన కార్యక్రమానికి మంత్రి పి రాజీవ్ అధ్యక్షత వహించారు. ఎంపీలు హైబీ ఈడెన్, హారిస్ బిరాన్, అన్వర్ సదత్ ఎమ్మెల్యే, సిఐఎఎల్ డైరెక్టర్ జి మను, ఎయిర్ కేరళ చైర్మన్ అఫీ అహ్మద్, వైస్ చైర్మన్ అయూబ్ కల్లాడ, సిఇఒ హరిష్ కుట్టి, ఆషిక్ హాజరయ్యారు.

# హిండెన్ బర్గ్‌ను రద్దు చేస్తున్నా

వాషింగ్టన్ : అదానీ గ్రూప్ తీవ్ర ఆర్థిక అవతవకలకు పాల్పడుతోందని వెల్లడించి భారత్‌లో సంచలనం రేపిన అమెరికన్ ఇన్వెస్టిమెంట్ రీసెర్చ్ సంస్థ హిండెన్‌బర్గ్‌ను మూసివేస్తున్నట్లు ప్రకటించారు. సంస్థను రద్దు చేస్తున్నట్లు దాని వ్యవస్థాపకుడు నెట్ ఆండర్సన్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. హిండెన్ బర్గ్ తన జీవితంలో ఓ అధ్యాయం మాత్రమేనని, అదే జీవితాశయం కాదని అన్నారు. సవాళ్లు, ఒత్తిళ్లు ఎదురైనప్పటికీ ఉత్సాహంగా పనిచేశామని, ఇదంతా తనకో ప్రేమకథలా అనిపిస్తోందని పేర్కొన్నారు. 2017లో పది మంది ఉద్యోగులతో ఈ సంస్థ ప్రారంభమైంది. షార్ట్‌సెల్లింగ్‌లో ఈ కంపెనీ పెట్టుబడులు పెడుతోంది. అదానీ గ్రూప్ సహా పలు కంపెనీల లావాదేవీల్లో అవతవకలను, అక్రమాలను, రహస్య కార్యకలాపాలను వెల్లడించింది. తాను హిండెన్ బర్గ్‌ను రద్దు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు నెట్ ఆండర్సన్ ఓ లేఖలో పేర్కొన్నారు. తాము ఎంచుకున్న ప్రణాళికలు, ఆలోచనలు ముగియడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయం వెనుక ఎవరి బెదిరింపులు కానీ, ఆరోగ్య, వ్యక్తిగత సమస్యలు కానీ లేవని అన్నారు. ఓ నిర్దిష్టమైన సమయంలో



విజయవంతమైన కెరీర్ స్వార్థపూరిత చర్యలకు దారితీస్తుందని అన్నారు. గతంలో తనను తాను నిరూపించుకోవాలని భావించానని, ఇప్పుడు కంఫర్ట్‌జోన్‌లో ఉన్నానని అన్నారు. తమ టీమ్‌లోని ప్రతి ఒక్కరూ మంచి స్థానాల్లో ఉండాలనుకుంటున్నారని అన్నారు. వారందరికి అవసరమైన సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ఆండర్సన్ తన లేఖలో పేర్కొన్నారు. గతేడాది చివరలో సంస్థ రద్దు గురించి తన కుటుంబం, స్నేహితులు, కంపెనీ సభ్యులతో చర్చించానని అన్నారు. ఈ సంస్థను ప్రారంభించే సమయంలో సమర్థవంతంగా నిర్వహించగలనా అని అనుమానించానని, సంస్థను ప్రారంభించేందుకు అవసరమైన ఆర్థిక నేపథ్యం లేదని, బంధువులు ఎవరూ ఈ రంగంలో లేరని అన్నారు.

# దల్లేవాల్‌కు మద్దతుగా 111 మంది నిరవధిక దీక్ష



న్యూఢిల్లీ : పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలని కోరుతూ రైతు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ గత 50 రోజులుగా కొనసాగిస్తున్న నిరవధిక నిరాహార దీక్షకు మద్దతుగా 111 మంది పంజాబ్ రైతులు దీక్ష మొదలుపెట్టారు. హర్యానాలోని ఖనౌరి సరిహద్దుల్లో నల్ల దుస్తులు ధరించి బుధవారం నిరసనకు దిగారు. రైతుల దీక్షను అడ్డుకునేందుకు హర్యానా సరిహద్దు సమీపంలో భారీగా పోలీసుల్ని మోహరించారు. దల్లేవాల్ నిరవధిక దీక్ష బుధవారం నాటితో 50వ రోజుకు చేరుకుంది. ఆయన కేవలం నీళ్లు సేవిస్తూ ఇన్నాళ్లు గడిపారు. ఇప్పుడు నీళ్లు తాగడం కూడా ఇబ్బందిగా మారినట్లు రైతులు పేర్కొన్నారు. అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. రైతు నేత దల్లేవాల్ ఆరోగ్యం క్షీణిస్తున్నట్లు డాక్టర్లు చెప్పారు. ఆయనకి కీటోన్ స్థాయి ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. మజిల్ మాస్ కూడా పడిపోయినట్లు వెల్లడించారు. బుధవారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి 111 మంది రైతులు కొత్తగా నిరవధిక దీక్షకు దిగినట్లు రైతు నేత అభిమన్యు కోహర్ తెలిపారు. దల్లేవాల్ కన్నా ముందే తమ ప్రాణాలు బలి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆ రైతులు చెప్పారు. రైతుల పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న రైతు నేత దల్లేవాల్ ఆరోగ్యం 'స్థిరంగా' ఉందని పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం చెప్పడంతో సుప్రీంకోర్టు ఆయన రక్త పరీక్షల ఫలితాలను అందజేయాలని ఆదేశించింది.

# ఎక్స్ నుండి వైదొలిగిన జర్మనీ మంత్రిత్వ శాఖలు

జర్మనీ: జర్మనీ రక్షణ, విదేశాంగ మంత్రిత్వ శాఖలు సోషల్ మీడియా వేదిక ఎక్స్ నుండి వైదొలిగాయి. జర్మనీ విదేశాంగ, రక్షణ మంత్రిత్వ శాఖలు బుధవారం తమ ప్రజా సమాచార మార్పిడిని ఎక్స్ నుండి వైదొలిగినట్లు తెలిపాయి. రక్షణ శాఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో జరుగుతున్న పరిణామాలతో అది "అసంతృప్తి" చెందిందని పేర్కొంది. యూరోపియన్ రాజకీయాల్లో మస్క్ జోక్యం చేసుకుంటున్నాడని ఆరోపణలు ఉన్నాయి. సెప్టెంబర్ నుండి ఆయన జోక్యంతో బ్రిటిష్ ప్రధాన మంత్రి కీర్ స్టార్మర్‌ను భర్తీ చేయాలని పిలుపునిచ్చారు. జర్మన్ ఛాన్సలర్ ఓలాఫ్ స్కోల్జ్‌ను "అసమర్థ మూరు?డు" అని ముద్ర వేశారు. 2022లో మస్క్ గతంలో ట్విట్టర్ అని పిలిచే ప్లాట్‌ఫామ్‌ను కొనుగోలు చేసినప్పటి నుండి దాని వినియోగదారుల సంఖ్య పెరుగుతోందని ఎక్స్ తెలిపింది. అయితే పరిశోధనా సంస్థల పోల్స్, అధ్యయనాలు దీనికి విరుద్ధంగా ఉన్నాయి. ఇటీవల కాలంలో జర్మన్, యుకె విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు ఎక్స్ ప్లాట్‌ఫామ్‌ను విడిచిపెట్టాయి.

# పోలీసుల ముందే కూతురి కాల్చివేత

భోపాల్ : తల్లిదండ్రులు చూసిన వ్యక్తిని కాదని తనకు ఇష్టమైన వ్యక్తిని పెళ్లి చేసుకుంటానన్నందుకు పోలీసుల ముందే ఆ 20ఏళ్ల అమ్మాయిని ఆమె తండ్రి కాల్చివేశాడు. తను గుర్జార్ ఈ నెల 18న వివాహం చేసుకోవాల్సి వుంది. 14వ తేదీ రాత్రే తండ్రి మహేష్ గుర్జార్, కజిన్ రాహుల్ గుర్జార్‌లు నాటు తుపాకిలు ఉపయోగించి కాల్పులు జరిపి చంపేశారని పోలీసులు బుధవారం తెలిపారు. బాధితురాలికి కేవలం ఐదు నుండి ఏడు అడుగుల దూరంలోనే పోలీసులు వున్నారు. ఆ యువతితో మాట్లాడుతూ ఇరు పక్షాల వారిని ఒప్పించేందుకు ప్రయత్నిస్తున్నామని, ఈలోగా ఒక్కసారిగా కాల్పులు మొదలయ్యాయని, ఈ హత్య జరిగిపోయిందని గ్వాలియర్ నగర ఎస్పి నాగేంద్ర సింగ్ సికార్‌వర్ తెలిపారు. దాబా నడిపే మహేష్ గుర్జార్‌ను అక్కడికక్కడే అరెస్టు చేశారు. రాహుల్ అక్కడి వారిని తుపాకీతో బెదిరిస్తూ తప్పించుకు పారిపోయాడు. అతడిని పట్టుకునేందుకు గాలింపు బృందాలు ప్రయత్నిస్తున్నాయన్నారు. ఐదేళ్ల నుండి ఆ అబ్బాయితో ప్రేమలో వున్న తనూ గుర్జార్ ఆ వ్యక్తినే పెళ్లి చేసుకోవాలనుకుందని ఎస్‌పి చెప్పారు. తల్లిదండ్రులు ఒప్పుకోకుండా వేరే సంబంధం చూశారు. తల్లిదండ్రులు చూసిన సంబంధంలో వరుడు భారత వైమానిక దళంలో పనిచేస్తున్నాడని, ఆమె కావాలనుకున్న అబ్బాయికి సరైన ఉద్యోగం లేదని ఎస్‌పి తెలిపారు. వివాహ తేదీలను వాయిదా వేయడానికి కూడా తండ్రి తిరస్కరించాడని చెప్పారు. దీనిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నామని వివరించారు.

## ప్రసార భారతి అధికారులపై అవినీతి కేసు నమోదు

న్యూఢిల్లీ: లోక్‌పాల్ ఆదేశాల మేరకు కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) ప్రసార భారతికి చెందిన ఆరుగురు అధికారులు, సమాచార & ప్రసార మంత్రిత్వ శాఖలోని ఒక డిప్యూటీ కార్యదర్శిపై అవినీతి కేసు నమోదు చేసింది. ప్రథమ సమాచార నివేదిక (ఎఫ్‌ఐఆర్) ప్రకారం, లోక్‌పాల్ డిసెంబర్ 20, 2024న సిబిఐ దర్యాప్తుకు ఉత్తర్వులు జారీ చేసింది. సంబంధిత నిబంధనల ప్రకారం, నిందితుల పేర్లను వెల్లడించలేదు. ఆరోపించిన నేరానికి సంబంధించిన వివరాలను కూడా ప్రస్తావించలేదు. నిందిత అధికారులు ప్రసార భారతి (ఢిల్లీ) అదనపు డైరెక్టర్ జనరల్ (ఈ)బీ ఎడిజి (ఈ) (హెచ్.క్యూ)బీ దూరదర్శన్ కేంద్రం, ప్రసార భారతి (భువనేశ్వర్)లో ఇద్దరు అసిస్టెంట్ ఇంజనీర్లుబీ డిడి న్యూస్, ప్రసార భారతి (ఢిల్లీ)లో ఇద్దరు అసిస్టెంట్ ఇంజనీర్లు, సమాచార – ప్రసార మంత్రిత్వ శాఖలో అప్పటి డిప్యూటీ కార్యదర్శి పదవులను నిర్వహించారు. తెలియని ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేట్ వ్యక్తుల పాత్రను కూడా దర్యాప్తు చేయనున్నారు.

# కాల్పుల విరమణ ఒప్పందం ఖరారు!



గాజా : ఇజ్రాయిల్ – హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం ఖరారైనట్లు ఓ అధికారి తెలిపారు. అయితే కొన్ని సాంకేతికపరమైన చిక్కుల వల్ల ఒప్పందం వెల్లడి జాప్యం జరుగుతోందని ఆ అధికారి రాయిటర్స్ వార్తా సంస్థకు తెలిపారు. దీంతో గత పదిహేను మాసాలుగా గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణకాండకు దీంతో తెరపడే అవకాశముందని పరిశీలకులు భావిస్తున్నారు. డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారానికి ముందే అంటే ఈ నెల 21కి ముదే కొందు బందీలను హమాస్ విడుదల చేయొచ్చని ఇజ్రాయిల్ భావిస్తోంది. ముసాయిదా ఒప్పందం ప్రకారం, గాజాలో ఆరు వారాల పాటు కాల్పుల విరమణ జరగాలి. హమాస్ చెరలో వున్న ఇజ్రాయిల్ బందీలు, అలాగే ఇజ్రాయిల్ జైళ్లలో వున్న వందలాదిమంది పాలస్తీనా ఖైదీలను విడుదల చేయాల్సి వుంటుంది. మొదటి దశలో ఇజ్రాయిల్ బలగాలు గాజా నుండి వైదొలగాలి. ఉధృత దాడుల కారణంగా ఇళ్లు వీడి వెళ్లిన పాలస్తీనియన్లు తిరిగి వెనక్కి రావాల్సి వుంటుంది. మొదటి దశ తర్వాత కూడా కాల్పుల విరమణ అమల్లో వుంటుందా లేదా అన్నది ప్రశ్నగా మిగిలివుంది. రాబోయే వారాల్లో మరిన్ని చర్చలు జరగాల్సి వుంది. ఆ చర్చల ఫలితంపై ఇదంతా ఆధారపడి వుంటుంది. గాజా పాలనకు సంబంధించి నెలకొల్పాల్సిన యంత్రాంగంపై కూడా తేల్చుకోవాల్సి వుంటుంది. రెండో దశ ప్రారంభం కావడానికి ముందు ఈ 42 రోజుల్లో ఎలాంటి ఒప్పందం లేకపోతే గాజాపై మళ్లీ ఇజ్రాయిల్ దాడులు పునరుద్ధరించవచ్చు.

ఈ ముసాయిదాకు హమాస్ అంగీకరించిందని ఇద్దరు అధికారులు ధ్రువీకరించారు. దీనిపై ఇంకా కసరత్తు జరుగుతోందని ఇజ్రాయిల్ చెబుతోంది.

# సిపిఎం 24వ అఖిల భారత మహాసభల లోగో ఆవిష్కరణ




మదురై: భారత కమ్యూనిస్టు పార్టీ(మార్కిస్ట్) 24వ అఖిల భారత మహాసభలు 2025, ఏప్రిల్ 2 నుండి 6వ తేదీ వరకు తమిళనాడులోని మదురైలో జరగనున్నాయి. ఈ సందర్భంగా మధురైలోని తీక్కతిర్ హాలులో గురువారం అఖిల భారత మహాసభల లోగోని కేంద్ర కమిటీ సభ్యురాలు యు.వాసుకి ఆవిష్కరించారు.

ఈ క్రమంలో ఆహ్వాన కమిటీ ఆఫీసు ప్రారంభ సమావేశానికి తమిళనాడు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి.షణ్ముగం అధ్యక్షత వహించారు. ఆహ్వాన కమిటీ కార్యదర్శి,

ఎంపీ సు.వెంకటేశన్ స్వాగత ప్రసంగం చేశారు. అనంతరం కేంద్ర కమిటీ సభ్యుడు, ఆహ్వాన కమిటీ చైర్మన్ కె.బాలకృష్ణన్ ఆహ్వాన కమిటీ కార్యాలయాన్ని ప్రారంభించి, కీలక ప్రసంగం చేశారు. ఈ మేరకు తమిళ, ఆంగ్ల భాషల్లో వేరువేరుగా లోగోలను రూపొందించారు. మహాసభలను జయప్రదం చేయాలని దేశ ప్రజలకు ఆహ్వాన కమిటీ పిలుపునిచ్చింది.

## 'అవినీతి' అధికారిపై నోట్లు విసిరి

గాంధీనగర్: దేశాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల్లో లంచం ఒకటి. అవినీతికి దారి తీసే ఈ దుశ్చర్యపై ఎన్ని చట్టాలు చేసినా, వ్యవస్థను పటిష్టం చేసినా.. కొందరు అధికారుల్లో మాత్రం ఏ మాత్రమూ మార్పు రావటం లేదు. పైసలకు ఆశపడి లంచావతారులుగా మారుతున్నారు. ఇలాంటి ఒక అధికారిపై కొందరు ప్రజలు తిరగబడ్డారు. ప్లకార్డులను తమ మెడలకు తగిలించుకొని ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సదరు అధికారి అవినీతి పరుడనీ, లంచాలు తీసుకున్నాడని ఆరోపించారు. ముల్లును ముల్లుతోనే తీయాలన్న చందంగా%ా% కొందరు సదరు అధికారిపై నోట్లను విసిరి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇది గుజరాత్‌లో చోటు చేసుకున్నట్టుగా తెలుస్తున్నది. ప్రజలు ఇంతగా ఆగ్రహం వ్యక్తం చేస్తుంటే.. సదరు అధికారి ఏమీ తెలియనట్టు చేతులు ముడుచుకొని ఒక కుర్చీలో కూర్చొని ఉన్నాడు. ఒక ఎక్స్ యూజర్ పోస్ట్ చేసిన ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. చాలా మంది దృష్టిని ఆకర్షించింది. ఈ వీడియోకు ఐదు లక్షలకు పైగా వ్యూస్ వచ్చాయి. అవినీతి అధికారిపై ప్రజలు తిరగబడటాన్ని చాలా మంది నెటిజన్లు తమ కామెంట్లతో సమర్థించారు.

# ఎట్టకేలకు యూన్ అరెస్టు

సియోల్ : ఏకపక్షంగా మార్షల్‌లా విధించి సస్పెండయిన దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌ను లా ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు ఎట్టకేలకు అరెస్టు చేశారు. వందలాదిమంది దర్యాప్తు అధికారులు, పోలీసు అధికారులు బుధవారం అధ్యక్షుడి ప్రాంగణానికి చేరుకున్న దాదాపు ఐదు గంటల తర్వాత ఆయనను అదుపులోకి తీసుకున్నట్లు దక్షిణ కొరియా అవినీతి నిరోధక సంస్థ తెలిపింది. భవనంలోకి వెళ్లడానికే మూడు గంటలు పట్టిందని పేర్కొంది. డిసెంబరు 3న జారీ చేసిన మార్షల్ లా డిక్రీపై ప్రశ్నించేందుకు హాజరుకావాల్సిందిగా అధికారులు పంపిన సమన్లను ఆయన ధిక్కరిస్తూ వచ్చారు. తన చర్యలపై దర్యాప్తు చేసేందుకు అవినీతి నిరోధక సంస్థకు అధికారం లేదంటూ తోసిపుచ్చుతూ వచ్చారు. హింసను నిరోధించేందుకే తాను ఈ చర్య తీసుకోవాల్సి వచ్చిందన్నారు. పెద్ద ఎత్తున అధ్యక్ష భవనానికి చేరుకున్న దర్యాప్తు అధికారులు తొలుత అధ్యక్షుడి న్యాయవాదుల తో చర్చలు జరిపారు. ఆ తరువాత ఆయనను అరెస్టు చేయడానికి గంటల కొద్దీ సమయం పట్టింది. అవినీతి నిరోధక సంస్థ కార్యాలయానికి వెళ్లడానికి ముందు యూన్ విడుదల జేసిన ఓ వీడియోలో దేశంలో చట్టబద్ధ పాలన కుప్పకూలిందని ఆరోపించారు.

# మాజీ ఆర్మీ చీఫ్ సహా 19మందికి 12ఏళ్ల జైలు


ఢాకా : మాజీ ఆర్మీ చీఫ్ హర్నూర్ రషీద్, మరో 18మందికి 12 ఏళ్లపాటు జైలు శిక్ష విధిస్తూ బంగ్లాదేశ్ కోర్టు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. మనీ లాండరింగ్‌కు, నిధుల స్వాహాకు పాల్పడినందుకు 4,500కోట్ల టాకాలకు పైగా జరిమానా విధించింది. మాజీ సైనిక చీఫ్, చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) రషీద్, డెస్టినీ మల్టీపర్పస్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రఫికల్ అమిన్‌లకు ఈ కేసులో చెరో 12ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ ఢాకా ప్రత్యేక న్యాయమూర్తి కోర్టు-4 ఆదేశాలు జారీ చేశారు. తాము దుర్వినియోగం చేసిన నిధులకు రెట్టింపు మొత్తాన్ని అంటే 4,515.57 కోట్లు టాకాలను వారు జరిమానాగా చెల్లించాలని కోర్టు పేర్కొంది. సైన్యం నుండి రిటైరైన తర్వాత రషీద్‌ను ఈ ఎంఎల్‌ఎం కంపెనీ డైరెక్టర్‌గా సంస్థ నియమించింది. 2016లో ఈ కేసు విచారణ ప్రారంభమైంది. డెస్టినీ గ్రూపు చైర్మన్‌ను, రషీద్‌ను, మరో ఎగ్జిక్యూటివ్‌ను కోర్టు నుండే జైలుకు తీసుకెళ్లిపోయారు. మిగిలిన దోషులందరూ పరారీలో వున్నారు. వారి పరోక్షంలోనే కోర్టు వారిపై విచారణ జరిపింది. వెంటనే వారి అరెస్టుకు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది.

## యూజీసీ ముసాయిదాను తక్షణమే ఉపసంహరించుకోవాలి

న్యూఢిల్లీ: యూజీసీ ముసాయిదా నియంత్రణలను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఎఐఎఫ్‌యూసీటీఓ డిమాండ్ చేసింది. ఈ మేరకు అఖిల భారత యూనివర్శిటీ, కాలేజీ టీచర్ల సంఘాల సమాఖ్య (ఎఐఎఫ్‌యూసీటీఓ) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ డాక్టర్ ఎం.నాగరాజన్, ప్రొఫెసర్ డాక్టర్ అరుణ్ కుమార్‌లు బుధవారం ఒక ప్రకటన జారీ చేశారు. యూనివర్సిటీలు, కాలేజీల్లో టీచర్లకు, ఇతర బోధనా సిబ్బందికి కనీస అర్హతలను విధిస్తూ యుజిసి ముసాయిదా నిబంధనలను జారీ చేసింది. రాష్ట్రాల హక్కులను, అలాగే విశ్వవిద్యాలయాల విద్యా స్వయంప్రతిపత్తిని మూల్యంగా పెట్టి తన కేంద్రీకరణ ఎజెండాను కొనసాగించాలని యూజీసీ భావిస్తున్నట్లు స్పష్టమవుతోందని వారు పేర్కొన్నారు. ఈ నిబంధనలు, ప్రామాణికాలకు సంబంధించి యూజీసీ లోనే ఒక రకమైన గందరగోళం వున్నట్లు కనబడుతోందని, అందుకు ఇప్పటికే చాలాసార్లు తాను పెట్టుకున్న నిబంధనలను తానే సవరిస్తూ వచ్చిందని అన్నారు. ఈ పరిస్థితుల వల్ల అకడమిక్ కమ్యూనిటీలో చాలా గందరగోళం నెలకొంటోందని వారు పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో యూజీసీ రెగ్యులేషన్స్, 2025ను తక్షణమే ఉపసంహరించాలని వారు ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు. దేశంలో ఉన్నత విద్యకు సంబంధించి తీవ్ర పర్యవసానాలను కలిగించే ఇటువంటి అంశాలపై దేశంలోని విద్యావేత్తలతో, ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరపాలని వారు యూజీసీని కోరారు.


## అంతరిక్షంలో స్పేడెక్స్ అనుసంధానం విజయవంతం

న్యూఢిల్లీ: స్పేడెక్స్ డాకింగ్ ప్రయోగం విజయవంతమైనట్లు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) గురువారం ప్రకటించింది. అమెరికా, రష్యా, చైనా తర్వాత ఈ చారిత్రాత్మక ప్రయోగాన్ని చేపట్టిన నాలుగవ దేశంగా భారత్ నిలిచింది. డిసెంబర్ 30న పిఎస్‌ఎల్‌వి సి60 ద్వారా ప్రయోగించిన రెండు ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపిన సంగతి తెలిసిందే. ఈ రెండు ఉపగ్రహాలు ఎస్‌డిఎక్స్01 (ఛేజర్), ఎస్‌డిఎక్స్ 02 (టార్గెట్)లను ఇస్రో టెలిమెట్రీలోని మిషన్ ఆపరేషన్స్ కాంప్లెక్స్ (ఎంఒఎక్స్) నుండి అంతరిక్షంలోకి అనుసంధానం చేసినట్లు ఇస్రో ప్రకటించింది. క్లిష్టతరమైన డాకింగ్ విధానాన్ని ఇస్రో టెలిమెట్రీ, ట్రాకింగ్ మరియు కమాండ్ నెట్‌వర్క్ (ఐఎస్‌టిఆర్‌ఎసి) పర్యవేక్షించిందని తెలిపింది. అంతరిక్ష నౌక డాకింగ్ పూర్తయిందని, ఇదో చారిత్రాత్మక క్షణమని ఇస్రో సోషల్‌మీడియా ఎక్స్‌లో పేర్కొంది. చంద్రునిపైకి భారతీయ వ్యోమగామిని



పంపడం, చంద్రుని నుండి నమూనాలను భూమిపైకి తీసుకురావడం, భారతీయ అంతరిక్ష కేంద్ర నిర్వహణకు ఈ సాంకేతికత అవసరమని తెలిపింది.

# కలబందతో కాంతివంతంగా...



ముఖం మీద చర్మం చాలా నున్నితంగా ఉంటుంది. వాతావరణ కాలుష్యం, సూర్య కిరణాలు, చలి గాలులవల్ల ముఖం నిగారింపు కోల్పోతుంటుంది. కలబంద గుజ్జుతో చిన్న చిట్కాలు పాటిస్తే మెరిసే చర్మాన్ని సొంతం చేసుకోవచ్చు. ఒక చెంచా కలబంద (అలోవెరా) గుజ్జులో అర చెంచా తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖమంతా పట్టించాలి. పది నిమిషాలు ఆరిన తరవాత మంచి నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తూ ఉంటే ఎండ వల్ల వచ్చిన నలుపుదనం తగ్గుతుంది. చర్మానికి తేమ అంది ముఖం నున్నగా మెరుస్తుంది. రెండు చెంచాల కలబంద గుజ్జులో మూడు చెంచాల కీర గుజ్జు వేసి కలపాలి. దీనిని ముఖానికి పట్టించాలి. కళ్ల మీద కీర చక్రాలు పెట్టుకోవాలి. అరగంట విశ్రాంతి తీసుకున్న తరవాత గోరువెచ్చని నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇలా రెండు రోజులకు ఓసారి చేస్తూ ఉంటే ముఖం కాంతివంతంగా మారుతుంది. ఒక అంగుళం కలబంద ముక్క నుంచి గుజ్జును తీసి దానికి రెండు చెంచాల గ్రీన్ టీ నీళ్లు కలపాలి. ఈ మిశ్రమాన్ని వేళ్లతో కొద్దిగా తీసుకుంటూ నుదుటి మీద, కళ్ల కింద, బుగ్గల మీద రాయాలి. ఇరవై నిమిషాలు ఆరిన తరవాత మంచి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారం రోజులు చేస్తే నుదుటి మీద గీతలు, కళ్ల కింద వలయాలు, మూతి చుట్టూ ముడతలు తగ్గిపోతాయి. చర్మం బిగుతుగా మారుతుంది. అర చెంచా కలబంద గుజ్జులో ఒక ఇ విటమిన్ క్యాప్సూల్‌లోని నూనె వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని పలుచగా ముఖమంతా రాయాలి. అరగంట తరవాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా రెండు రోజులకోసారి చేస్తూ ఉంటే ముఖం మీద మొటిమలు, గుల్లలు రావు. ఈ చిట్కా పొడి చర్మం ఉన్న వారికి ప్రయోజనకరంగా ఉంటుంది. ఒక చెంచా కలబంద గుజ్జులో రెండు చెంచాల నిమ్మరసం కలిపి ముఖానికి పట్టించాలి. పది నిమిషాల తరవాత మంచి నీళ్లతో కడిగేసుకుంటే ముఖం మీద ఉండే జిడ్డు, మురికి తొలగిపోయి ప్రకాశవంతంగా కనిపిస్తుంది. ఈ చిట్కా జిడ్డు చర్మం ఉన్నవారికి బాగా పనిచేస్తుంది.

# కేరట్ మనదే!



'కేరో' అనే ఇండో-యూరోపియన్ మూల పదానికి 'కొమ్ము' ఆకారంలో ఉండేదని అర్థం. పసుపుకొమ్ము, శొంఠికొమ్ము లాగానే 'కేరెట్ కొమ్ము' అని వాడేవారు. చాలామంది ఇది విదేశాల నుంచి మనకు దిగుమతి అయిన దుంప అని భావిస్తారు. వాస్తవానికి ఈ దుంప మన దేశంలో కొన్ని వేల ఏళ్లుగా పండుతోంది. మన ప్రాచీన ఆయుర్వేద గ్రంథాలు గుంజన దుంపలు, గాజర గడ్డలనే పేర్లతో కేరట్‌నే పేర్కొన్నాయి. 16వ శతాబ్ది నాటి భోజన కుతూహలం, 17వ శతాబ్ది నాటి హంసవింశతి గ్రంథాలలో ఈ దుంప ప్రస్తావన ఉంది. మనకు దొరికే గాజర దుంపలు లేత కాషాయ రంగులో ఉంటాయి. ఇవి మిగిలిన రంగుల్లో కూడా మనకు లభ్యమవుతాయి. కేరట్ కాయలను మెరికార్స్ అంటారు. మానవ శరీరంలో నిర్మాణ క్రియలకు సమస్యలు ఏర్పడినప్పుడు వాటిని సరిచేసే గుణం వీటికుంది. ఇక కేరట్‌లోని బీటాకెరోటీన్ అనే పదార్థంవల్ల ఆ దుంపలకు కాషాయ వర్ణం ఏర్పడుతుంది. సాధారణంగా మొక్కల్లోని కణాలను అల్ట్రావయెలెట్ కిరణాల నుంచి ఈ బీటాకెరోటిన్ కాపాడుతూ ఉంటుంది. అందువల్లే కేరట్‌ను తింటే బీటాకెరోటిన్ శరీరానికి అందుతుంది. చర్మం నిగనిగలాడుతుంది. అంతే కాకుండా కంటి చూపు మెరుగుపరచటానికి కూడా కేరట్ ఉపకరిస్తుంది. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో బ్రిటిష్ సైనికులకు కంటి చూపు మెరుగుపరచటం కోసం కేరట్‌ను ఆహారంగా పెట్టేవారట!

# ఈ గింజలు ఔషధంలా పని చేస్తాయి

చియా గింజలను సాధారణంగా సలాడ్స్, స్మూతీలు, పండ్ల రసాలు, పాలు, కొబ్బరి నీళ్లలో కలుపుకుని తీసుకుంటూ ఉంటారు. ఇవి శరీరాన్ని నాజూగ్గా ఉంచడంతోపాటు అంతర్గత అవయవాలను శుద్ధి చేసి జీవక్రియలు సక్రమంగా జరిగేలా చేస్తాయి. రాత్రి పూట చియా గింజలను నీళ్లలో నానబెట్టి ఉదయాన్నే పరగడుపున తీసుకుంటే అనారోగ్య సమస్యలు రావని నిపుణులు చెబుతున్నారు. జీర్ణక్రియకు: చియా గింజల్లో పీచుపదార్థం అధికంగా ఉంటుంది. తరచూ చియా గింజలను తీసుకోవడం వల్ల పేగు కదలికలు మెరుగుపడి జీర్ణాశయం పరిశుభ్రమవుతుంది. మలబద్ధకం లాంటి సమస్యలు రావు. బరువుకు: ఈ గింజలను నీటిలో నానబెట్టినపుడు అవి అధికంగా నీటిని పీల్చుకుని జెల్లీ రూపంలోకి మారతాయి. వీటిని ఆహారంలో చేర్చుకుంటే కడుపులో జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. దీంతో ఏదోఒకటి తినాలనే కోరిక తగ్గి ఆకలి అనిపించదు. క్రమంగా శరీర బరువు నియంత్రణలోకి వస్తుంది. కండరాలకు: చియా గింజల్లో అత్యధికంగా ప్రోటీన్లు, అమైనోయాసిడ్లు ఉంటాయి. ఇవి కండరాలను బలోపేతం చేస్తాయి. కండరాల నొప్పి, నరాల బలహీనత, మోకాళ్ల నొప్పులు తదితర సమస్యలను నివారిస్తాయి. గుండెకు: చియా గింజలు తినడం వల్ల శరీరానికి ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, ఆల్ఫాలినోలెనిక్ యాసిడ్ లభిస్తాయి. దీనివల్ల రక్తంలో లిపిడ్ ప్రొఫైల్ పెరిగి గుండె జబ్బులు దరిచేరవు. ఎముకలకు: చియా గింజల్లో కాల్షియం, మెగ్నీషియం, పాస్ఫరస్ ఎక్కువగా ఉంటాయి. ప్రతిరోజూ చియా గింజలను తీసుకోవడం వల్ల ఎముకల్లో సాంద్రత పెరుగుతుంది. ఎముకలు పెళుసుగా మారడం, ఆర్థరైటిస్ లాంటి సమస్యలు తగ్గుతాయి.



# దోశలు అంటుకోకుండా రావాలంటే...


**ఒక్కోసారి దోశలు వేసినప్పుడు అవి పెనానికి అతుక్కుపోతుంటాయి. వాటిని పెనం నుంచి తీయడానికి ఇబ్బందిగా అనిపిస్తుంటుంది. అలాగని నాన్‌స్టిక్ పాన్‌లను ఉపయోగించడం..... ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. దోశలు పెనానికి అంటుకోకుండా మంచి రంగులో క్రిస్పీగా రావాలంటే ఏ చిట్కాలు పాటించాలో తెలుసుకుందాం!**



- ముందుగా పెనాన్ని జిడ్డు లేకుండా నున్నగా శుభ్రం చేసుకోవాలి. తరవాత స్టవ్ మీద పెట్టి చిన్న మంట మీద వేడి చేయాలి. పెనం మీద నీళ్లు చల్లితే చిటపటమంటూ వెంటనే ఆవిరైపోవాలి. అప్పుడే దోశ వేయడానికి పెనం అనుకూలంగా ఉంటుంది. ఒక పెద్ద ఉల్లిపాయను మధ్యకు కోసి దానితో పెనమంతా రుద్దాలి. తరవాత ఒక గంటెతో దోశ పిండిని పెనం మధ్యలో వేసి గుండ్రంగా వేగంగా రుద్దుతూ పెనమంతా పరచాలి. ఈ దోశ మీద కొన్ని నూనె చుక్కలు వేయాలి. మంట మధ్య స్థాయిలో ఉండేలా చూసుకుంటే ఒక నిమిషంలో చుట్టూ ఎర్రగా కాలి దోశ సులభంగా పెనం నుంచి విడివడుతుంది.దోసె చట్నీ
- ఒక గిన్నెలో గ్లాసు నీళ్లు తీసుకుని మూడు చెంచాల నూనె వేసి బాగా కలపండి. చిన్న గుడ్డ ముక్కను గుండ్రంగా మడిచి ఈ మిశ్రమంలో ముంచి దానితో వేడిగా ఉన్న పెనం మీద రుద్దాలి. తరవాత దోశ వేస్తే పెనానికి అంటుకోకుండా ఉంటుంది.
- పెనం వేడెక్కిన తరవాత దానిమీద అర చెంచా నూనె వేయాలి. ఒక బంగాళదుంపను తీసుకుని మధ్యకు కోసి ఒక భాగం మీద చాకుతో గాట్లు పెట్టి దానితో పెనమంతా నూనె అంటుకునేలా రుద్దాలి. తరవాత దోశ వేస్తే చక్కగా వేగి పెనం నుంచి సులువుగా వచ్చేస్తుంది.
- పెనాన్ని ఉపయోగించడానికి ముందు దాని మీద కొంచెం ఉప్పు వేసి ఐస్ ముక్కతో బాగా రుద్దాలి. దీనివల్ల పెనం పూర్తిగా శుభ్రమై పిండి అంటుకోకుండా దోశలు చక్కగా వస్తాయి.
- దోశల పిండిలో చిటికెడు పంచదార కలిపితే దోశలు ఎరుపు రంగులో వేగి పెనానికి అంటుకోవు. దోశల పిండి కోసం పప్పు, బియ్యం నానబెట్టేటపుడే అందులో ఒక చెంచా మెంతులు కలపడం వల్ల కూడా మంచి ప్రయోజనం కనిపిస్తుంది.


# ఎర్రటి అరటిపండు ఎప్పుడు తినాలి ?

ఎర్రటి అరటిపండు అనేది శరీరానికి అవసరమైన పోషకాలతో నిండి ఉంటుంది. ఇది జీర్ణక్రియ, నరాల పనితీరు, గుండె ఆరోగ్యం, కిడ్నీ, కాలేయం, పేగుల ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమైనది. ఉదయం 6 గంటలకు లేదా 11 గంటల బ్రేక్ సమయంలో ఈ పండును తినడం వల్ల శక్తి, శాంతి, జీవక్రియలు మెరుగుపడుతాయి. ఇది నరాల బలహీనతను తగ్గించి, కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పంటి సంబంధిత సమస్యలు ఉన్న వారికి కూడా ప్రయోజనకరమైనది. శరీర ఆరోగ్యాన్ని పెంచుకోవడానికి సరైన సమయాల్లో ఈ పండును తీసుకోవడం మంచిది.




# ఈ లక్షణాలను అశ్రద్ధ చేయవద్దు

క్యాన్సర్ అన్న పదం వింటే చాలు మనసులో ఒకింత అలజడి చెలరేగుతుంది. ఈ మధ్య కాలంలో క్యాన్సర్ కేసులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఈ వ్యాధి బారిన పడిన వారు కోలుకుంటున్నవారి సంఖ్య పెరిగడం ఒక శుభ పరిణామం. అయితే క్యాన్సర్‌కు ముందుగానే గుర్తిస్తే.. దాన్ని జయించడం ఈజీ అవుతుంది. వ్యాధి ప్రారంభ దశలో కొన్ని రకాల లక్షణాలు కనిపిస్తాయి. వాటిని అలక్ష్యం చేయవద్దు డయేరియా, మలబద్ధకం, మలంలో మార్పులు, మూత్రంలో రక్తం పడటం, పదే పదే మూత్రానికి వెళ్లాలనిపించడం, యూరిన్ పోసేటప్పుడు నొప్పి బ్లాడర్ లేదా ప్రొస్టేట్ క్యాన్సర్లకు సంకేతాలు. వృషణాలు, గ్రంథులు, కణజాలం, రొమ్ముల్లో మార్పులను అలక్ష్యం చేయవద్దు. నీటిని తాగడం, ఆహారాన్ని మింగడంలో ఇబ్బందులు, విపరీతంగా దగ్గు, గొంతు బొంగురుపోవడం, విరేచనాలు తగ్గకపోవడం కూడా కొన్ని రకాల క్యాన్సర్లకు సంకేతాలు.



# ఈ డ్రింక్స్ పరగడుపున తాగి చూడండి



చలికాలం వచ్చిందంటే ఒంట్లో యూరిక్ యాసిడ్ నిల్వలు పెరిగిపోతాయ్. దీంతో రకరకాల ఆరోగ్య సమస్యలు చుట్టు ముడతాయి. ఈ సమస్యను నేచురల్ గా వదిలించుకోవాలంటే కొన్ని చక్కని చిట్కాలు చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. ముఖ్యంగా వంట గదిలో దొరికే పదార్థాలతో చేసిన పానియాలు పరగడుపున తాగితే కొన్ని రోజుల్లో ఈ సమస్య నుంచి బయటపడొచ్చు. యూరిక్ యాసిడ్ సమస్య చాలా మందిని వేధిస్తుంది. రక్తంలో ఇది పెరిగితే వివిధ ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ఇటీవల కాలంలో ఈ సమస్య చాలా మందిలో రోజురోజుకు పెరుగుతోంది. ఫలితంగా కీళ్లలో నొప్పి కనిపిస్తుంది. అందుకే యూరిక్ యాసిడ్ నియంత్రణలో ఉంచుకోవడం అవసరం. దీన్ని నియంత్రించడానికి అనేక మార్గాలు ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. ముఖ్యంగా కొన్ని రకాల పదార్థాలతో చేసిన హెల్తీ డ్రింక్స్ ఉదయాన్నే ఖాళీ కడుపుతో తీసుకుంటే ఈ సమస్య నుంచి సులువుగా బయటపడవచ్చు. ఉదయం నిద్రలేచిన వెంటనే ఒక గ్లాసు గోరువెచ్చని నిమ్మరసం తాగడం వల్ల శరీరానికి ఎంతో మేలు జరుగుతుంది. ఇది శరీరంలో యూరిక్ యాసిడ్‌ను తగ్గిస్తుంది.

యాసిడ్ ఏర్పడకుండా చేస్తుంది. ఇందులోని నీరు యూరిక్ యాసిడ్‌ని వదిలించుకోవడానికి సహాయపడుతుంది. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కూడా ఉన్నాయి. గూస్బెర్రీ రసం కూడా తాగవచ్చు. ఇందులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరాన్ని నిర్విషీకరణ చేయడానికి సహాయపడుతుంది. ఇది రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది. శరీరంలో పెరిగిన యూరిక్ యాసిడ్‌ను నియంత్రిస్తుంది. తులసి ఆకులను నీటిలో బాగా మరిగించి టీలా తాగవచ్చు. తులసి ఆకులు శరీరంలోని అదనపు యూరిక్ యాసిడ్‌ను తొలగించడంలో సహాయపడతాయి. అలాగే పచ్చి అల్లం ముక్కలను నీటిలో బాగా మరిగించి, వడగట్టి తాగడం వల్ల శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌ను నియంత్రిస్తుంది. ఇది సహజంగా యూరిక్ యాసిడ్‌ను నియంత్రిస్తుంది. రాత్రి పడుకునేటప్పుడు ఒక గ్లాసు నీళ్లలో కొన్ని మెంతి గింజలను వేసి రాత్రంతా నానబెట్టి ఉదయాన్నే లేచి ఖాళీ కడుపుతో ఆ నీటిని తాగితే రక్తంలో చక్కెర స్థాయిలే కాకుండా యూరిక్ యాసిడ్ కూడా తగ్గుతుంది. లేదంటే ఒక కప్పు నీటిలో బార్లీ వేసి ఐదు నిమిషాలు మరిగించాలి. తర్వాత వడకట్టి తాగాలి. ఇది శరీరంలో యూరిక్ యాసిడ్ మొత్తాన్ని నియంత్రిస్తుంది. ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగితే చక్కని ఫలితాలు పొందొచ్చు.

# యాలకులతో గుండె ఆరోగ్యం పదిలమే!

వంటకాలకు కమ్మటి సువాసనతోపాటు ఆహారానికి మంచి రుచిని ఇచ్చే యాలకుల్లో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. అయితే వీటిని ఎల్లప్పుడూ పరిమిత మోతాదులోనే తీసుకోవాలి. ముఖ్యంగా యాలకులు తీసుకోవడం వల్ల గుండెతోపాటు శరీరంలో వివిధ సమస్యలు ఇట్టే మాయమవుతాయి. యాలకులు వంటకాలకు మంచి సువాసనతో పాటు రుచిని కూడా రెట్టింపు చేస్తాయి. అందుకే యాలకులను మసాలా దినుసుల రారాణిగా పిలుస్తారు. దీని ఔషధ గుణాల కారణంగా సాంప్రదాయ వైద్యంతోపాటు వివిధ రకాల వంటకాలలో యాలకులను విరివిగా ఉపయోగిస్తుంటాం. యాలకులు అల్లం కుటుంబానికి చెందిన ఎలిటేరియా, అమోమమ్ మొక్కల విత్తనాల నుంచి లభిస్తుంది. ఇందులోని మరో ప్రత్యేకత ఏంటంటే.. దీన్ని తీపి వంటకాల్లోనే కాకుండా రుచి కోసం పలు కూరల్లోనూ ఉపయోగిస్తారు. టీ, కాఫీ వంటి పానీయాలలో కూడా విస్తృతంగా ఉపయోగిస్తుంటాం. ఇందులో అనేక ఔషధ లక్షణాలు కూడా ఉన్నాయి. ఇది జీర్ణక్రియ నుంచి శ్వాసను ఫ్రెష్ చేయడం వరకు అన్నింటికీ సహజమైన డిటాక్సిఫైయర్‌గా పనిచేస్తుంది. యాలకులలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి. వాపును తగ్గించడంలో సహాయపడతాయి. అందుకే ఆయుర్వేద నిపుణులు దీనిని పోషకాహారానికి పవర్‌హౌస్ అంటారు. ఇందులో జింక్, పొటాషియం, మెగ్నీషియం, విటమిన్ సి వంటి ముఖ్యమైన ఖనిజాలు, విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి. ఈ పోషకాలు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడతాయి. వికారం, వాంతులు, అజీర్ణం వంటి జీర్ణ రుగ్మతల చికిత్సలో యాలకులు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. అలాగే ఇది ఎసిడిటీని తగ్గించడంలో సహాయపడుతుంది. అయితే మితంగా తీసుకోవడం మంచిది. యాలకులు యాంటీమైక్రోబయాల్ లక్షణాలను కలిగి ఉంటాయి.

# మధుమేహం ఉన్నవారు పిస్తా తింటే ఏమవుతుంది..?

పోషకాలు పుష్కలంగా ఉన్న పిస్తాలు మొత్తం ఆరోగ్యానికి మంచివి. పిస్తా పప్పు తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. అయితే, మధుమేహం బాధితులు పిస్తా పప్పు తీసుకోవడం వల్ల షుగర్ లెవెల్స్ పెరుగుతాయా అనే అనుమానం చాలా మందిలో ఉంటుంది. అయితే ఇది నిజమా, లేదా అపోహ అనే విషయంలోకి వెళితే.. పిస్తాలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారికి తక్కువ గ్లైసెమిక్ ఆహారాలు తినడం చాలా అవసరం. ఎందుకంటే రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా కూడా ఇది సహాయపడుతుంది. పిస్తా వంటి తక్కువ ఆహారాలు రక్తంలో చక్కెర నియంత్రణను మెరుగుపరచడంలో సహాయపడతాయి. పిస్తాలో కరిగే ఫైబర్ ఉంటుంది.

ముఖ్యంగా కరిగే ఫైబర్ కారణంగా, ఫైబర్ గ్లూకోజ్ శోషణను తగ్గిస్తుంది. భోజనం తర్వాత రక్తంలో చక్కెర స్పైక్‌లను తగ్గిస్తుంది.

# పవర్‌ఫుల్ దివ్యౌషధం..

## ఆ సమస్యలను మడతపెట్టేస్తుంది..

కీరదోసల్లో ఎన్నో రకాల పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిని తినడం వల్ల పలు జబ్బులు సులభంగా నయమవుతాయి. అందుకే వీటిని ఎక్కువగా సలాడ్స్‌లో ఉపయోగిస్తారు. అంతేకాకుండా స్నాక్స్‌లా తింటుంటారు. కీర దోస తినడం వల్ల బరువు తగ్గడంతోపాటు.. గుండెజబ్బుల సమస్యలు దూరమవుతాయని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ఈ పోషకాలు అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.. కీరలోని పోషకాలు కణజాలాలను బలోపేతం చేసేందుకు దోహదపడతాయి. మనం సాధారణంగా కీరదోసకాయను సలాడ్ రూపంలో తింటాము.. ముఖ్యంగా వేసవిలో దాని డిమాండ్ పెరుగుతుంది.. ఎందుకంటే ఇది మన శరీరాన్ని డీహైడ్రేషన్ నుండి రక్షిస్తుంది.. అయితే, వేసవికాలంతోపాటు శీతాకాలంలో దోసకాయ తినడం ఆరోగ్యానికి చాలా మంచిది.. చల్లని వాతావరణంలో కీరదోస తినడం అనేక ప్రయోజనాలను అందిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: కీరదోసకాయ మన కడుపులోని వేడిని తగ్గించేందుకు సహాయపడుతుంది..

అలాగే కడుపును చల్లగా ఉంచేలా చేస్తుంది. ఇందులో కరిగే ఫైబర్ ఉంటుంది.. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అలాగే, ఇందులో నీరు సమృద్ధిగా ఉండటం వల్ల మలబద్ధకం నుంచి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది.. ఇది ప్రేగు కదలికలను సులభతరం చేస్తుంది.. ఇంకా ప్రేగు కదలికను మెరుగుపరుస్తుంది. చర్మానికి మేలు చేస్తుంది: కీరదోసకాయలు మన చర్మానికి చాలా ప్రయోజనకరంగా పరిగణిస్తారు. అందుకే దీనిని అనేక ఫేస్ ప్యాక్‌లు, సౌందర్య ఉత్పత్తులలో ఉపయోగిస్తారు. కీరదోసకాయలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి.. కాబట్టి మనం దీనిని తింటే చర్మం సహజంగా కాంతివంతంగా మారుతుంది. హార్ట్ ఎటాక్ రిస్క్ తగ్గుతుంది: హార్ట్ ఎటాక్ రిస్క్ తగ్గించేందుకు, నివారించడానికి కీరదోసకాయలు తప్పనిసరిగా తినాలి. ఈ కూరగాయలలో డైటరీ ఫైబర్, మెగ్నీషియం, పొటాషియం పుష్కలంగా ఉన్నాయి. దీని కారణంగా అధిక రక్తపోటు సమస్య ఉండదు. గుండెపోటు ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. బరువు తగ్గుతుంది: చలికాలంలో కీరదోసను రెగ్యులర్‌గా తింటే క్రమంగా బరువు తగ్గుతారు.. వాస్తవానికి చలి వల్ల చాలామంది ఇంటి నుంచి బయటకు వెళ్ళడానికి ఇష్టపడరు.. దీని కారణంగా శారీరక శ్రమ కూడా తగ్గుతుంది. ఈ కాలంలో ఆయిల్ ఫుడ్ కు బదులు దోసకాయ తింటే.. క్యాలరీలు తీసుకోవడం తగ్గడమే కాకుండా బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. ఎముకలకు మంచిది: రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో, ఎముకలు పటుత్వాన్ని కోల్పోకుండా కాపాడటంలోనూ కీరదోసకాయలు సహాయపడుతాయి.




# అజిత్ 'విడాముయర్చి' తెలుగు టైటిల్ ఇదే.!

తమిళ అగ్ర నటుడు అజిత్ ప్రస్తుతం కార్ రేసింగ్ పోటీల్లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. రీసెంట్‌గా దుబాయ్‌లో జరిగిన కార్ రేసింగ్ పోటీల్లో మూడో స్థానంలో నిలిచి సత్తాచాటింది అజిత్ రేసింగ్ జట్టు. దీంతో నటుడిగానే కాకుండా రేసర్‌గా రాణించిన అజిత్‌పై ప్రశంసలు కురిపించారు ప్రముఖులు. ఇదిలావుంటే ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'విడాముయర్చి' ఏకే 62గా వస్తున్న ఈ సినిమాకు మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. అయితే ఈ సినిమాను తెలుగులో పట్టుదల పేరుతో విడుదల చేస్తున్నారు మేకర్స్. ఈ సందర్భంగా ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు. మరోవైపు ఈ సినిమా ట్రైలర్‌ని నేడు 6.40 నిమిషాలకి జెమిని టీవీ వేదికగా లాంఛ్ చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఎంత వాడు గాని తర్వాత అజిత్– త్రిష కాంబినేషన్‌లో ఈ సినిమా రానుండటంతో మూవీ భారీ అంచనాలు ఉన్నాయి.



# 'సంక్రాంతికి వస్తున్నాం' క్రేజీ రెస్పాన్స్

విక్టరీ వెంకటేశ్ 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో థియేటర్లలో సందడి చేస్తున్నారు. దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కించిన ఈ సినిమా సంక్రాంతికి విడుదలై సూపర్ హిట్ టాక్?తో దూసుకుపోతోంది. రెండు రోజుల్లోనే ఈ సినిమా రూ.77 కోట్లకు పైగా వసూళ్లు సాధించి, బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది. ఇక వీకెండ్?లో ఈ కలెక్షన్లు మరింత పెరిగే ఛాన్స్ ఉంది. సంక్రాంతి సెలవులు కావడం వల్ల థియేటర్‌కు ఫ్యామిలీ ఆడియెన్స్ క్యూ కడుతున్నారు. అన్ని థియేటర్లలో హౌస్ ఫుల్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. టికెట్లు దొరకక థియేటర్ నుంచి తిరిగి వెళ్లిపోతున్న ప్రేక్షకులూ కనిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో మేకర్స్ కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలుగు రాష్ట్రాల్లో అదనంగా 220ం షోలను ప్రదర్శించాలని నిర్ణయించినట్లు మేకర్స్ పేర్కొన్నారు. సంక్రాంతి సెలవులకుతోడు వీకెండ్ కూడా కలిసి రావడం వల్ల మేకర్స్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. జనవరి 10న రిలీజైన 'గేమ్‌ఛేంజర్' సినిమా షోలను తగ్గించి 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాకు ఎక్స్‌ట్రా షోలు అడ్జెస్ట్ చేస్తున్నారు. అయితే ఈ రెండు సినిమాలకు నిర్మాత దిల్‌రాజు ఒక్కరే కావడం వల్ల స్క్రీన్‌లు పెంచే విషయంలో పెద్దగా సమస్యలు ఎదురు కాలేదని తెలుస్తోంది. దర్శకుడు అనిల్ రావిపూడి ఈ సినిమాను కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్? జానర్?లో తెరకెక్కించారు. ఈ చిత్రానికి అన్ని వర్గాల ప్రేక్షకులు ఫిదా అయిపోతున్నారు. ఈ సినిమాలో మీనాక్షి చౌదరి, ఐశ్వర్యా రాజేశ్ హీరోయిన్లుగా నటిస్తుండగా, నరేశ్, వీటీ గణేశ్, సాయి కుమార్, మురళీ, పృథ్వి రాజ్ తదితరులు ఆయా పాత్రలు పోషించారు. భీమ్స్? సిసిరొలియో సంగీతం అందించంగా, శ్రీ వేంకటేశ్వర బ్యానర్?పై దిల్?రాజు నిర్మించారు.


# సిరాజ్‌కు బీసీసీఐ అన్యాయం

## నమ్మించి నట్టేట ముంచారు



మహ్మద్ సిరాజ్.. టీమిండియాకు చాలా కీలక ఆటగాడు. గత కొన్నేళ్లుగా భారత జట్టు పేస్ దళంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న ప్లేయర్. నిప్పులు చెరిగే బంతులతో ప్రత్యర్థుల ఆట కట్టిస్తూ జట్టుకు ఎన్నో మ్యాచుల్లో ఒంటిచేత్తో విజయాలు అందించాడు. జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ షమి హవాలో అతడికి అంతగా గుర్తింపు రాలేదు. కానీ కొన్నాళ్ల కింద వరకు అతడు వరల్డ్ నంబర్ వన్ ర్యాంక్ బౌలర్‌గా ఉన్నాడనే విషయం చాలా మందికి తెలియదు. మూడు ఫార్మాట్లలోనూ రెగ్యులర్ ప్లేయర్‌గా ఉన్న సిరాజ్ ప్రతిభ, సేవల్ని ఎంత మెచ్చుకున్నా తక్కువే. అలాంటోడికి అన్యాయం జరిగింది. అసలు ఏమైందో ఇప్పుడు చూద్దాం..ప్రతిష్టాత్మక చాంపియన్స్ ట్రోఫీ కోసం భారత జట్టును తాజాగా ప్రకటించారు. సారథి రోహిత్ శర్మ, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ స్క్వాడ్‌ను అనౌన్స్ చేశారు. 15 మంది సభ్యుల ఈ జట్టుకు హిట్‌మ్యాన్ కెప్టెన్‌గా, శుబ్‌మన్ గిల్ వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యారు. గాయంతో ఇబ్బంది పడుతున్న జస్‌ప్రీత్ బుమ్రా ఈ జట్టుకు సెలెక్ట్ అయ్యాడు. సర్జరీ తర్వాత కమ్‌బ్యాక్ ఇస్తున్న వెటరన్ పేసర్ మహ్మద్ షమి కూడా ఈ స్క్వాడ్‌లో ఉన్నాడు. కానీ గత కొన్నాళ్లుగా వన్డే టీమ్‌లో కీలక పాత్ర పోషిస్తున్న మహ్మద్ సిరాజ్‌ను మాత్రం సెలెక్ట్ చేయలేదు. దీంతో అతడి అభిమానులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు.వన్డేల్లో నంబర్ వన్ బౌలర్‌గా కొన్నాళ్లు అందర్నీ హడలెత్తించాడు సిరాజ్. అటు టీ20లు, ఇటు టెస్టుల్లోనూ అదరగొడుతూ వచ్చాడు. ఫామ్, ఫిట్‌నెస్.. ఇలా ఏది చూసుకున్నా అతడికి అతడే సాటిలా ఉన్నాడు. అలాంటోడ్ని చాంపియన్స్ ట్రోఫీకి సెలెక్ట్ చేయకపోవడం వివాదాస్పదంగా మారింది. వన్డే టీమ్‌లో ఇన్నాళ్లూ కంటిన్యూ చేసి చివరికి ఇలా హ్యాండ్ ఇవ్వడం ఏంటంటూ సోషల్ మీడియాలో నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అతడ్ని నమ్మించి మోసం చేశారంటూ ఫైర్ అవుతున్నారు. సిరాజ్ పడిన కష్టానికి ఇదా ప్రతిఫలం? అని క్వశ్చన్ చేస్తున్నారు. బీసీసీఐ తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని.. జట్టులోకి సిరాజ్‌కు చోటు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

# సింధుకు చుక్కెదురు



న్యూఢిల్లీ: సొంతగడ్డపై టైటిల్‌తో సత్తా చాటాలనుకున్న స్టార్ షట్లర్ పీవీ సింధుకు చుక్కెదురైంది. ఇండియా ఓపెన్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో క్వార్టర్‌ఫైనల్లోనే వెనుదిరిగింది. కాగా, పురుషుల డబుల్స్‌లో స్టార్ జోడీ సాత్విక్ సాయిరాజ్/చిరాగ్ శెట్టి సెమీఫైనల్స్‌కు దూసుకెళ్లి టోర్నీలో భారత్ ఆశలను సజీవంగా ఉంచింది. శుక్రవారం జరిగిన మహిళల సింగిల్స్ పోరులో మాజీ చాంపియన్ సింధు 9–21, 21–19, 17–21తో పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత గ్రెగోరియా మరిస్కా (ఇండోనేసియా) చేతిలో పరాజయం పాలైంది. 2017లో ఇండియా ఓపెన్ టైటిల్ నెగ్గిన సింధు.. ఆ మరుసటి ఏడాది రన్నర్‌పగా నిలిచింది. కాగా, పురుషుల సింగిల్స్ బరిలో మిగిలిన ఏకైక ఆటగాడు కిరణ్ జార్జ్ 13–21, 19–21తో చైనా షట్లర్ వెంగ్ హాంగ్‌యాంగ్ చేతిలో ఓటమిపాలయ్యాడు. పురుషుల డబుల్స్‌లో సాత్విక్/చిరాగ్ ద్వయం 21–10, 21–17తో కొరియా జోడీ కాంగ్ మిన్ హ్యూక్/హెూ జిన్‌ను చిత్తుచేసి సెమీస్ చేరింది. ఫైనల్ బెర్త్ కోసం మలేసియా జంట గో జె ఫె/ఇజుద్దీన్ కాన్‌తో సాత్విక్ ద్వయం తలపడనుంది.

# అమ్మాయిలూ.. అదరగొట్టాలి




కౌలాలంపూర్: భారత కొత్తతరం మహిళా క్రికెటర్లు అంతర్జాతీయ వేదికపై మరోసారి సత్తా నిరూపించుకోవాలనుకుంటున్నారు. శనివారం నుంచి మలేసియాలో అండర్–19 టీ20 వరల్డ్‌కప్ ఆరంభం కాబోతోంది. 2023లో దక్షిణాఫ్రికాలో జరిగిన తొలి మెగా టోర్నీలో షఫాలీ వర్మ నేతృత్వంలోని భారత జట్టు విజేతగా నిలిచింది. ఈసారి నికీ ప్రసాద్ కెప్టెన్సీలో టీమ్ చెలరేగి రెండో టీ20 వరల్డ్‌కప్‌ను సైతం ఖాతాలో వేసుకోవాలనుకుంటోంది. ఈ టోర్నీలో మొత్తం 16 జట్లు పాల్గొంటుండగా, వీటిని నాలుగు గ్రూప్‌లుగా విభజించారు. ప్రతీ గ్రూప్ నుంచి టాప్–3 జట్లు సూపర్ సిక్స్ దశకు వెళతాయి. ఆ తర్వాత రెండు సూపర్ సిక్స్ గ్రూపుల్లో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీసలో తలపడతాయి. ఫిబ్రవరి 2న ఫైనల్ జరుగుతుంది. ఇక భారత జట్టు గ్రూప్ 'ఎ'లో ఉండగా శ్రీలంక, వెస్టిండీస్, మలేసియా ఇతర జట్లు. ఆదివారం విండీసతో జరిగే పోరుతో భారత్ తమ టైటిల్ వేట ఆరంభిస్తుంది. అయితే శనివారం జరిగే టోర్నీ ప్రారంభ మ్యాచ్‌ల్లో ఆసీస–స్కాట్లాండ్, ఇంగ్లండ్–ఐర్లాండ్, సమోవా–నైజీరియా, బంగ్లాదేశ్–నేపాల్, పాకిస్థాన్–యూఎసఏ, న్యూజిలాండ్–దక్షిణాఫ్రికా జట్లు తలపడతాయి.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332